ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
5
శుక్రవారం 26 జనవరి 2024




మందడం శిబిరంలో నినాదాలు చేస్తున్న రాజధాని మహిళలు

అమరావతి.. సమర భేరి

- జగన్‌పై విరుచుకుపడిన అఖిలపక్ష నేతలు
- వెలగపూడి, మందడం వేదికగా నేతల హెచ్చరికలు
- మూడు నెలల్లో సైతాను పాలన అంతం
- ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి
- 'అమరావతి సమర శంఖారావం' సభలో నేతల భరోసా

అమరావతి అన్నదాతల మహాపోరాటం గురువారానికి 1500 రోజులకు చేరింది. ఈ సందర్భంగా రాజధాని గ్రామాలైన వెలగపూడి, మందడం గ్రామాల్లో నిర్వహించిన సభలు దిగ్విజయంగా జరిగాయి. అమరావతి నిర్మాణం సాకారమయ్యే వరకు పోరాటం సాగిస్తామని రైతులు, మహిళలు ప్రతినబూనారు. రాజధానివాసులను పట్టి పీడిస్తున్న జగన్ రాక్షస పాలనను అంతమొందిస్తామని సవాలు చేశారు. అమరావతిని నాశనం చేసేందుకు కంకణం కట్టుకున్న జగన్, వైసీపీ పార్టీకి అఖిలపక్ష నేతలు హెచ్చరికలు చేశారు. సరిగ్గా 81 రోజుల్లో ప్రభుత్వం గాలికిపోతుందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు అండగా ఉంటుందన్న కారణంగా వామపక్ష నేతలు బీజేపీపై విరుచుకుపడ్డారు. ప్రజలందరి ఉమ్మడి శత్రువుగా పరిణమించిన జగన్‌ను గద్దె దింపేంత వరకూ తమ పోరాటం ఆగేది లేదని ఆయా పార్టీల నేతలు అమరావతి సమర శంఖం పూరించారు.


మందడం సభలో శాసనమండలి చైర్మన్ షరీఫ్‌ను సన్మానిస్తున్న టీడీపీ నేతలు, రాజధాని రైతులు, పలువురు మహిళలు, పక్కన పూలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం


మందడం సభలో ప్రసంగిస్తున్న దేవినేని ఉమ, వేదికపై టీడీపీ నేతలు, వివిధ పార్టీల నాయకులు, రాజధాని రైతులు


న్యాయదేవత విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న టీడీపీ నేతలు

తుళ్లూరు/ గుంటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాజధాని ఉద్యమం 1500 రోజులకు చేరుకున్న సందర్భంగా ఆయా గ్రామాల్లో గురువారం సభలు నిర్వహించారు. అమరావతి జేఏసీ నేత పువ్వాడ సుధాకర్ అధ్యక్షతన వెలగపూడి శిబిరం వద్ద మొదలైన సభలో వేలాదిమంది రైతులు, మహిళలు, దళిత, బహుజను లు పాల్గొన్నారు. తొలుత అమరావతి అమరవీరులు 277 మందికి సభలో నివాళులు అర్పించారు. ఇటీవల మృతి చెందిన దళిత జేఏసీ నేత గడ్డం మార్టి న్‌లూథర్ చిత్రపటానికి తొలుత నివాళులు అర్పించారు. అనంతరం అమరావ తి ఉద్యమ నినాదభేరి చేశారు. అనంతరం ప్రాసమణి ప్రసంగంతో సభ ప్రా రంభమైంది. అమరావతి ఉద్యమాన్ని, రైతులు, మహిళల త్యాగపూరిత పోరా టాన్ని తన ప్రాసలతో ఆయన శ్లాఘించారు. ప్రభుత్వ దుర్మార్గాలను ఎండగ ట్టారు. రాజధాని ఉద్యమ గాయకుడు రమణ తన పాటలతో ఆకట్టుకున్నారు. రాజధాని గ్రామాల మహిళలు పలువురు కోలాట ప్రదర్శనతో అలరించారు.

అమరావతి ఉద్యమం సువర్ణ లిఖితం..

1500 రోజులుగా అమరావతి రైతులు సాగిస్తున్న ఉద్యమం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అన్నా రు. అమరావతిలోనే జగన్ పతనం మొదలైందన్నారు. ఫ్యాక్షనిస్టులకే వణుకు పుట్టించిన వీర నారీమణులు అమరావతి మహిళలన్నారు. ఒక్కసారి పోలీసులు లేకుండా అమరావతి రా.. జగన్ మా అమరావతి మహిళలు చాలు అంటూ హెచ్చరించారన్నారు. ఒక మోసగాడు, నయవంచకుడు రాష్ట్రాన్ని నాశనం చేస్తుం టే ప్రశ్నించలేని దద్దమ్మ ఎమ్మెల్యేలు బల్లలు చరిచారని, ఇప్పుడు వారికి తగిన శాస్తి జరిగి వారినే తరుముతున్నా డన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వం మారుతుంది.. నూరు శాతం అమరావతే రాజధాని అని తేల్చి చెప్పారు. సీపీఎం నేత బాబూరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి ఆక్సీ జన్ ఇస్తోందే మోదీ ప్రభుత్వమన్నారు. అమరావతి విష యంలో జగన్, మోదీలిద్దరూ నిందితులేనన్నారు. ఇరువు రినీ గద్దె దించేందుకు ఐక్యంగా పోరాడాలన్నారు. పోలీ సులు, లాఠీల దౌర్జన్యాలను ఢీకొని నిలబడిన అమరావ తి రైతులకు మాజీ మంత్రి దేవినేని ఉమ అభినందన లు తెలిపారు. ప్రపంచ రాజధానిగా అమరావతిని చంద్ర బాబు తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు. అమరావతి రైతులే స్టార్ క్యాంపెయినర్లుగా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ అందరి ఉమ్మడి శత్రువుగా పరిణమించిన జగన్‌ను సాగనంపడానికి కలిసి కట్టుగా పోరాడాల న్నారు. ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడు తూ నాలుగేళ్ల క్రితం మూడు రాజధానుల బిల్లును మండలిలో నిలువరించి జగన్ కుట్రను భగ్నం చేశామన్నారు. హిందూ మహాసభ సభ్యుడు వెలగపూడి గోపాలకృ ష్ణ మాట్లాడుతూ 81 రోజుల సమయమే మిగిలి ఉందని, బీజేపీ, సీపీఐ, సీపీఎంలు సిద్ధాంతాలను పక్కనపెట్టి రాష్ట్రం కోసం కలిసి చంద్రబాబును గెలిపించాలని వేడుకున్నారు.


అమరావతి రైతులకు మద్దతు తెలుపుతున్న అఖిలపక్ష నేతలు



వెలగపూడి శిబిరంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

అమరావతిపై అసత్య ప్రచారాలు

వెలగపూడి శిబిరంలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొ మ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ సైకో జగన్ మీద మొట్టమొదట తిరుగుబాటు బావుటా ఎగరవేసింది అమరావతి రైతులేనన్నారు. అమరావతి భూములు నిర్మాణానికి పనికిరావని మద్రాసు ఐఐటీ ఇచ్చినట్లు ఫోర్జరీ లేఖలు చూపించి అమరావతి పై సైకో అసత్య ప్రచారాలు చేయించారన్నారు. వరద వస్తే ప్ర కాశం బ్యారేజీ గేట్లు ఎత్తకుండా అమరావతిని ముంచాలని చూ సిన దుర్మార్గుడన్నారు. నన్నపనేని రాజకుమారి సభలో కన్నీటి పర్యంతమ య్యారు. వచ్చేది టీడీపీ, జనసేన ప్రభుత్వం.. అమరావతి పునరుత్తేజం పొం దుతుంది.. గెలుస్తుందన్నారు. మందడం సభలో శాసనమండల మాజీ చైర్మన్ షరీఫ్ మాట్లాడుతూ మూడు రాజ ధానుల బిల్లును మండలిలో ఆమోదం పొం దడానికి జగన్‌రెడ్డి అనేక ప్రలోభాలు చేశారన్నారు. అమరావతిని కాపాడటం లో టీడీపీ ఎమ్మెల్సీల పాత్ర ఎంతో గొప్పద న్నారు. కేవలం రాజకీయ కక్ష, చం ద్రబాబు పేరు వినబడకూడదని, అమరావతిని రూపుమాపడానికి సీఎం జగన్‌రెడ్డి కుట్ర చేశారన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ మా ట్లాడుతూ నాలుగేళ్లుగా అదే జీవితమా అన్నంతగా ప్రభుత్వ వేధింపులు సాగా యన్నారు. వీటన్నింటికీ పరిష్కారం టీడీపీ- జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడమేనన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడు తూ అమరావతి పోరాటం తుది దశకు వచ్చిందన్నారు. మంచి రోజులు రాబో తున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లా డుతూ గొర్రె కసాయిని నమ్మినట్లు మోదీ, అమిత్‌షాలను నమ్మవద్ద న్నారు. దళిత జేఏసీ నేత పోతుల బాలకోటయ్య మాట్లాడుతూ తనకు ఏ రాజకీయాలు లేవని తన జాతి రాజధాని కోసం 34 శాతం భూము లిచ్చిందని అందుకే ఉద్యమం చేస్తున్నానన్నారు. పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ జగన్ అధికారంలో పోతే పరిస్థితి ఏమిటో ఆలోచించుకో వాలని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి నేత కొలికిపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ రాయలసీమ, ఉత్తరాంధ్ర, దళిత, గిరిజన, బహు జన, మైనార్టీ, కాపు, చివరికి రెడ్లకు కూడా జగన్ ద్రోహం చేశారన్నారు. సభలో విజయవాడ పార్లమెంటు ఇన్‌చార్జి కేశినేని శివనాథ్(చిన్ని), కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ, మైనార్టీ నేత ఫరూక్ షుబ్లి, బుచ్చిరామ్‌ప్రసాద్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ లీగల్ సెల్ గొట్టిపాటి రా మకృష్ణ, హైకోర్టు న్యాయవాదులు చిగురుపాటి రవీంద్ర, లక్ష్మీనారాయణ, ఉమే శ్‌చంద్ర, రజని, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయ, ఉండవల్లి శ్రీదేవి భర్త శ్రీధర్, టీడీపీ నాయకులు నిమ్మల శేషయ్య, కనపర్తి శ్రీనివాసరావు, దళిత బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మేళం భాగ్యారావు, మాజీ ఎమ్మెల్సీ రాయపా టి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్, హై కోర్టు న్యాయవాదులు మహిళా జేఏసీ నేతలు రాయపాటి శైలజ, కంభంపాటి శిరీష, దళిత జేఏసీ నేతలు పులి చిన్నా, చిలకా బసవయ్య, హైదరాబాద్ సీపీఎ న్ ఫోరం అధ్యక్షుడు అమర్, అమరావతి రైతు జేఏసీ నేతలు ధనేకుల రామారావు, గొర్నెని స్వరాజ్యరావు, ఆలూరి శ్రీనివాసరావు, జమ్ముల శ్యాంకిషోర్, బె ల్లం కొండ నరసింహారావు, కట్టా రాజేంద్ర, బెజవాడ రమేష్, కారుమంచి నరేం ద్ర, గద్దె భాను, సత్తెనపల్లి జేఏసీ మహిళానేత ఎం. శారద తదితరులు పాల్గొన్నారు.


తుళ్లూరు దీక్షా శిబిరం వద్ద అమరావతి ఉద్యమం 1500వ రోజు అంకెతో దీపాలు వెలిగించి అమరావతి వెలుగు కార్యక్రమం చేస్తున్న మహిళలు, రైతులు


మందడం శిబిరంలో ఐక్యతగా మద్దతు తెలుపుతున్న సీపీఐ, బీజేపీ, టీడీపీ నాయకులు

అమరావతి ఉద్యమంపై పాటల సీడీని విడుదల చేస్తున్న చిగురుపాటి తదితరులు

అసమ్మతి సెగలు

- వైసీపీ అసమ్మతి నేతల వరుస సమావేశాలు
- ఆ పార్టీని వీడేందుకు మంతనాలు
- నాలుగున్నర ఏళ్లుగా కేసులు, వేధింపులే పార్టీని వీడటానికి కారణాలు


సమావేశమైన వైసీపీ అసమ్మతి నేతలు

పొన్నూరుటౌన్, జనవరి 25: పొన్నూరు పట్టణంలో గురువారం వైసీపీ అసమ్మతి నేతలు సమావేశం నిర్వహించటం తీవ్ర చర్చనీయంసంగా మారింది. పొన్నూరు నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో వైసీపీ గెలిచిన నాటి నుంచి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను వ్యతిరేకిస్తూ కొందరు మండల, పట్టణస్థాయి నాయకులు అసమ్మతి రాగం వినిపిస్తున్నారు. ప్రారంభంలో కొద్ది రోజులు ఆయన వెంట నడచినా ఆనక పొసగలేదు. ఈ అసమ్మతి వర్గానికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకట రమణ ప్రోద్బలం ఉందంటూ ఎమ్మెల్యే కిలారి అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదులతో సీఎం జగన్ వెంటనే రావి వెంకట రమణను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కేవలం ఒక్క రమణను మాత్రమే సస్పెండ్ చేసి మిగిలిన వారిపై చ ర్యలు తీసుకోకపోవటం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అయ్యా యి. ఆ సమయంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తమపై కేసు లు పెట్టించి వేధింపులకు గురి చేస్తున్నారని అసమ్మతి నాయకులు అ ధిష్ఠానానికి ఫిర్యాదులు చేశారు. సొంత కార్యకర్తలపైనే 307 సెక్షన్ కింద కేసు బనాయించి పొన్నూరు వదిలేలా చేశారంటూ అసమ్మతి నాయకులు, వారి కుటుంబ సభ్యులు పెద్దఎత్తున తాడేపల్లి తరలి వె ళ్లి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వద్దే వాపోయారు. అధి ష్ఠానం ఈ సమస్యను పరిష్కరించడానికి పలుమార్లు ప్రయత్నించిన ప్పటికీ ఇరువర్గాల మధ్య చర్చలు సలఫం కాలేదు.

తాజాగా సార్వత్రిక ఎన్నికలు సమీపించటంతో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పొన్నూరు సీటు తిరిగి తనకే కేటాయిస్తున్నారని ప్ర చారం చేస్తుండడంతో అసమ్మతి నేతలు తమ భవిష్యత్తుపై ఆలోచన లు ప్రారంభించారు. తాజాగా బుధవారం పెదకాకాని మండల అస మ్మతి నేతలు సమావేశం కాగా, గురువారం పొన్నూరు పట్టణ, మం డల అసమ్మతి నేతలు భేటీ అయి తిరిగి రోశయ్యకు తిరిగి టిక్కెటు ఇ చ్చే పక్షంలో పార్టీని విడాలని నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయ సమా చారం. అంతే కాకుండా చేబ్రోలు మండల అసమ్మతి నేతల సమావే శం నిర్వహించిన తదనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యేక స మావేశాలు నిర్వహించటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధానంగా ఎమ్మెల్యే రోశయ్యపైనే ఆరోపణలు గుప్పిస్తూ అసమ్మతి నేతలు వరుస సమావేశాలు నిర్వహించటం అధికార వైసీపీలో కలకలం రేపుతున్నా యి. ఇప్పటికే పలువురు వైసీపీ కీలక నాయకులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సమక్షంలో పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. మరో వారం 10 రోజుల్లో నియోజకవర్గ స్థాయిలో భారీగా టీడీపీలోకి వల సలు ఉంటాయని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

హత్యా రాజకీయాలకు వైసీపీ కుట్ర

- ఎస్సీ ఎస్టీ బీసీ కాపు నేతల హత్యకు పన్నాగం
- ఆ నెపం టీడీపీ వారిపై నెట్టేందుకు యత్నం
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని


జాబ్‌మేళా వివరాలు వెల్లడిస్తున్న యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, జనవరి25: ఎన్నికల వేళ రాష్ట్రంలో గురజాల నియోజకవర్గంతో పాటు మరికొన్ని నియోజకవర్గాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాపు నేతలను హత్య చేయించి, ఆ నెపాన్ని టీడీపీ నేతలపై నెట్టేందుకు అధికార వైసీపీ కుట్ర పన్నుతుందని గురజాల మాజీ ఎమ్మెల్యేయరపతినేని శ్రీనివాసరావు ధ్వజ మెత్తారు. గురువారం పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ- రాష్ట్రంలో అన్ని సామాజికవర్గాల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ ఇప్పుడు ఆ వర్గాలతో పాటు విశ్రాంత ఉద్యోగుల సొమ్మునూ దిగమింగుతున్నాడన్నారు. చంద్రబాబు, లోకేశ్, టీడీపీని తిట్టిన మంత్రులు, ఎమ్మెల్యేలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపులకే సీట్లు ఇవ్వని పరిస్థితి వైసీపీలో కొనసాగుతుందన్నారు. బాబాయి హత్య, కోడికత్తి శ్రీను డ్రామా వివరాలన్నీ బయటకు తెలుస్తాయనే కోర్టు విచారణకు జగన్‌రెడ్డి హాజరు కావటం లేదన్నారు. మొద్దు శ్రీను తరహాలో కోడికత్తి శ్రీనునూ హత్య చేయిస్తారేమోనన్న అనుమానం ప్రజలు, శ్రీను కుటుంబ సభ్యులలో ఉందన్నారు. రానున్న ఎన్నికలలో అడ్డదారుల్లోనైనా గెలవాలని, కులాల మధ్య చిచ్చుపెట్టి హత్యాయత్నాలకు ఎత్తుగడ వేసే దురాలోచనతో వైసీపీ నేతలు వున్నారన్నారు. జంగమహేశ్వరపురం, అంబాపురంలో జరిగిన హత్యకేసును తనపై మోపేందుకు వైసీపీ నేతలు కుట్రపన్నినా నిజానిజాలేమిటో పోలీసు శాఖకు, ప్రజలకు తెలుసునని యరపతినేని అన్నారు.

నత్తనడకన ఆరోగ్యశ్రీ సేవలు..

రాష్ట్రంలో గత నాలుగున్నరేళ్లుగా ఆరోగ్యశ్రీ సేవలు నత్తనడకన నడుస్తున్నాయని, నెట్‌వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లింపు లేకపోవడంతో ఇప్పుడు వైద్యసేవలు నిలిపివేస్తున్నారన్నారు. గురజాల నియోజకవర్గంలో తాను 25 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ అందించారని, ఒక్క పిడుగురాళ్లలో బాలిక కాలేయ చికిత్సకు రూ.15 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన విషయాన్ని యరపతినేని గుర్తుచేస్తూ నాలుగేళ్లలో ప్రభుత్వం, ఎమ్మెల్యే కాసు ఎవరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందించారో చెప్పాలన్నారు.

27న వాగ్దేవి జూనియర్ కళాశాలలో జాబ్‌మేళా..

రాబోయే ఎన్నికలలో 155 సీట్లు గెలిచి రాష్ట్రంలో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రజాప్రభుత్వం ఏర్పడబోతుందని యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. గురజాల సమీపంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో శనివారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు యరపతినేని తెలిపారు. ఈ జాబ్‌మేళాకు 50కి పైగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారని, ఇప్పటికే 1500 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరించారు. సమావేశంలో షేక్ బాబావలి, కొమ్మినేని రామచంద్రరావు, వీరాస్వామి, వడ్డవల్లి సర్వేశ్వరరావు, సయ్యద్ అమీర్‌అలి, వడ్డవల్లి సాంబశివరావు, కోట హరి, రాష్ట్ర వడ్డెర సాధికార సమితి కన్వీనర్ వడ్డే నవీన్, చల్లగుండ్ల శ్రీను, ఎల్‌వీఆర్, బొల్లా శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ శ్రీను, వల్లెపు రామకృష్ణ, నందిపాటి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు ఎమ్మెల్యే.. అవినీతి అనకొండ

- 'రా.. కదలిరా!' సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి దేవినేని
- చంద్రబాబు సభను జయప్రదంచేయండి : టీడీపీ, జనసేన నేతలు


రా..కదలిరా! సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న దేవినేని ఉమ

గుంటూరు,జనవరి 25(ఆంధ్రజ్యోతి): పొన్నూరు ఎమ్మెల్యే అవినీతి అనకొండ అంటూ మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు విరుచుకుపడ్డారు. ఈనెల 29న పొన్నూరులో జరగనున్న 'రా.. కదలిరా!' బహిరంగ సభకు సంబంధించి పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం సన్నాహక సమావేశం జరిగింది. టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ అధ్యక్షత వహించిన సమావేశానికి దేవినేని ఉమ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొన్నూరు ఎమ్మెల్యే పెద్ద అవినీతిపరుడు. కొండలు, గుట్టలు, క్వారీలు అన్నీ కొల్లగొట్టేశాడు అంటూ విరుచుకుపడ్డారు. పొన్నూరులో టీడీపీని అధికారంలోకి తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు కసిగా ఉన్నారన్నారు. ఈనెల 29న జరగబోయే చంద్రబాబు సభను విజయవంతం చేయాలన్నారు. తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో జరుగుతున్న కుట్రలు, అరాచకాలు, అక్రమాలు, దోపడీలు, దౌర్జన్యాలు, కుట్రల నుంచి ప్రజలను రక్షించుకోవడానికి రా..కదలిరా కార్యక్రమానికి చంద్రబాబు పిలుపునిచ్చారన్నారు. పొన్నూరులో జరిగే సభకు టీడీపీ, జనసేన నాయకులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ, జోన్-3 పరిశీలకుడు మంతెన సత్యనారాయణరాజు మాట్లాడుతూ జగన్‌రెడ్డి విధ్వంసకర పాలనలో జనం తీవ్ర నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపే వారికి సాంత్వన అని చెప్పారు. మాజీ ఎంపీ కొనకళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ సైకో జగన్ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడ డానికి ప్రజలందరూ సమాయత్తం కావాలని అన్నారు. గుంటూరు పార్లమెంటు పరిశీలకుడు కొండపల్లి అప్పలనాయుడు మాట్లాడుతూ జగన్‌కి తెలిసింది రద్దులు, కూల్చివేతలు, దాడులు, కేసులేనన్నారు. గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు సభకు జనసేన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరవుతారని చెప్పారు.

సమావేశంలో మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, దివి శివరాం, మాజీ ఎమ్మెల్సీ నన్నపనేని రాజకుమారి, ఇన్‌చార్జులు మొహమ్మద్ నసీర్, కోవెలమూడి రవీంద్ర, బూర్ల రామాంజనేయులు, జనసేన పొలిటికల్ యాక్షన్ కమిటీ సభ్యుడు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, మంగళగిరి సమన్వయకర్త నందం అబద్దయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, పిల్లి మాణిక్యరావు, చిట్టాబత్తిన చిట్టిబాబు, మానుకొండ శివప్రసాద్, మద్దిరాల ఇమ్మానుయేల్, కనపర్తి శ్రీనివాసరావు, వడ్రాణం హరిబాబు, సుఖవాసి శ్రీనివాసరావు, దామినేని శ్రీనివాసరావు, సింహాద్రి కనకాచారి, భీమినేని వందనాదేవి, కంచర్ల శివరామయ్య, గోళ్ళ ప్రభాకర్, షేక్ మీరావలి, శాఖమూరి నారాయణ ప్రసాద్, కల్లూరి శ్రీనివాసరావు,ముత్తినేని రాజేష్, నాయుడు ఓంకార్, రావిపాటి సాయికృష్ణ, వేములకొండ శ్రీనివాస్, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, చుక్కపల్లి రమేష్, సౌపాటి రత్నం తదితరులు పాల్గొన్నారు.

జగన్ నోట ఓటమి మాట

- అదే ప్రజా వ్యతిరేకతకు నిదర్శనం
- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు


మాట్లాడుతున్న పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 25: రాష్ట్ర వ్యాప్తంగాఉన్న ప్రభుత్వ వ్యతిరేకతను గమనించే జగన్ నోట ఓటమి మాట మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ వైఫల్యాలపై నిప్పులు చెరిగారు. అతడి 56 నెలల పాలనలో ఏం చేశారని ప్రజలు తిరిగి ఓటు వేయాలో చెప్పాలని డిమాండ్ చేశారు. వైనాట్ 175 అన్న హీంకారాల నుంచి అభ్యర్థులను వెతుక్కోవాల్సిన దుస్థితికి చేర్చింది తన తప్పులేనని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చ లేని, తల్లిని, చెల్లిని ఇంటి నుంచి బయటకు పంపిన, సొంత బాబాయిని చంపిన నిందితులను సంకలో పెట్టుకొని తిరుగుతున్నా వ్యక్తిని ప్రజలు మళ్ళీ నమ్మే ప్రశక్తే లేదన్నారు. వైసీపీలో మిగిలిన నేతలు కూడా ఈ విషయాన్ని ఎంత త్వరగా అర్థం చేసుకుంటే వారి భవిష్యత్‌కు అంతమేలు ప్రత్తిపాటి సూచించారు.ఈపరిణామాల్లో జగన్ తన ఓటమికి ఎవ్వరినీ నిందించాల్సిన అవసరం లేదని, తను తవ్వుకున్న గుంటలో తానే పడుతున్నారని ఎద్దేవా చేశారు.


కొల్లిపరలో పాదయాత్ర చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి

రాష్ట్రంలో ముస్లింలకు అన్ని విధాలా అన్యాయం

- మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

కొల్లిపర, జనవరి 25: రాష్టంలో ముస్లింలకు అన్ని రకాలుగా అన్యాయం చేసిన చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆలపాటి తలపెట్టిన ప్రజాయాత్ర గురువారం 14వ రోజులకు చేరుకుంది. మండల కేంద్రం కొల్లిపరలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీ కార్పొరేషన్, స్కిల్ డెవలప్‌మెంట్, కుట్టుమిషన్లు, సబ్సిడీ రుణాలు, ముస్లిం పథకాలను తీసివేసిన ఘనత జగన్ దక్కిందన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఇస్తున్న నిధులను కూడా పక్కదోవ పట్టిస్తున్నట్లు తెలిపారు. రాజధాని లేని రాష్ట్రంగా చేసిన దుర్మార్గపు ప్రభుత్వమన్నారు. రాబోయేది టీడీపీ, జనసేన ప్రభుత్వమని ప్రజలందరి మద్ధతుతో సంక్షేమం, అభివృద్ధితో రాష్టం ముందుకు పోతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నేతలు ఆళ్ళ వీరారెడ్డి, గుదిబండి గోవర్ధనరెడ్డి, ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, ఆరే శేఖర్, ఆరిమండ వెంకటరెడ్డి, బొల్లు యోగానందచటర్జీ, దాసరి నరసయ్య, కొల్లి కోటిరెడ్డి, బొంతు చంద్రిక, ఉప్పాల రమేష్‌రెడ్డి, తాతా అంజనేయులు, షేక్ రఫీ, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏపీసీసీ చీఫ్ షర్మిల గుంటూరు పర్యటన

- ఉమ్మడి జిల్లా నేతలతో సమావేశం
- భారీ ర్యాలీకి ఏర్పాట్లు

గుంటూరు, జనవరి 25: ఏపీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిల తొలిసారిగా జిల్లా పర్యటనకు వస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలతో గుంటూరులో సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిలకు ఆటోనగర్ నుంచి ఘన స్వాగతం పలికేందుకు ఆ పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. ఆటోనగర్ నుంచి ఎన్‌జీవో కాలనీలోని మెట్టు అంజిరెడ్డి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో గుంటూరు జిల్లాతో పాటు బాపట్ల, నరసరావుపేట జిల్లాల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తరలిరానున్నారు. కాగా వైఎస్ షర్మిలకు ఘన స్వాగతం పలకాలని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, కాంగ్రెస్ జిల్లా, నగర అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, షేక్ ఉస్మాన్, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడ్డిలు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.

యువ ఓటర్లపై దేశ భవిష్యత్

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి


పురంధేశ్వరిని సత్కరిస్తున్న కెఎల్‌యూ వీసీ సారథి వర్మ తదితరులు

తాడేపల్లి, జనవరి 25: దేశ భవిష్యత్తు యువ ఓటర్లపై ఆధార పడి ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. గురువారం తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనకు లభించిన ఓటు హక్కు ఎంతో శక్తివంతమైన ఆయుధమన్నారు. యువత దేశం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించి మంచి నాయకులను తమ ఓటు ద్వారా ఎన్నుకోవాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో నేడు భారత్‌కు ఉన్న ప్రతిష్ట ప్రధాని మోదీ వలననే సాధ్యమయిందన్నారు. నరేంద్రమోదీ కృషితో అయోధ్యలో బాలరాముడికి 500 వందల సంవత్సరాల తరువాత ప్రాణ ప్రతిష్ట జరిగిందని ఇది దేశం గర్వించ దగ్గ విషయమన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా నరేంద్రమోదీ, అమిత్ షా, నడ్డా దేశం కోసం పాటుపడుతున్నారన్నారు. ఇటువంటి నాయకత్వం ఎల్లవేళలా దేశానికి అవసరమన్నారు. అనంతరం యూనివర్సిటీలో జరుగుతున్న పరిశోధనలు అడిగి తెలుసుకుని ఇంక్యుబేటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ మాట్లాడుతూ యువత స్టార్టప్ ఇండియాకు దిక్సూచి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వీసీ డాక్టర్ సారథి వర్మ, ప్రోవీసీలు డాక్టర్ ప్రసాద్, వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ సుబ్బారావు, డీన్ డాక్టర్ సీహెచ్ హనుమంతరావు, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, బీజేవైఎం నాయకులు మాధవ్, చైతన్యశర్మ, డాక్టర్ అభిరుచి మధు, తదితరులు పాల్గొన్నారు.


ప్రత్తిపాడు పీడీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న క్రీడాకారులు

'ఆడుదాం ఆంధ్ర'లో అన్యాయం

- ఆడి.. గెలిచిన కీడాకారుల పేర్లు ఆన్‌లైన్లో ఎక్కని వైనం
- నియోజకవర్గస్థాయి పోటీల్లో రసాభాస

ప్రత్తిపాడు, జనవరి 25: ఆడుదాం ఆంధ్రలో ఆడి.. గెలిచిన వారికి తీవ్ర అన్యాయం జరిగింది. మండల స్థాయిలో విజేతలుగా నిలిచి నియోజకవర్గ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు నిరాశతో తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయిలో ఖోఖో పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ప్రత్తిపాడు, పెదనందిపాడు మండలాలకు చెందిన ఖోఖో జట్టుకు తీవ్ర అన్యాయమే జరిగింది. మండల స్థాయిలో ఆడి, గెలిచిన వారు కాకుండా.. అసలు మండల స్థాయిలో ఆడనివారిని నియోజకవర్గ స్థాయిలో ఆడించారు. ప్రత్తిపాడు మండలానికి సంబంధించి ఖోఖో జట్టులో క్రీడా కారులు లేకపోవడంతో ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండానే వారి చేత ఆటలు ఆటలు ఆడించారు. మీ పేర్లు మేము నమోదు చేస్తాం అని ఆ నాడు చెప్పిన అధికారులు వారి వద్ద నుంచి అన్ని అప్లికేషన్లు తీసుకుని ఆన్‌లైన్లో నమోదు చేయలేదు. అలాగే పెదనందిపాడు మండలానికి సంబంధించి ఆన్‌లైన్లో నమోదు చేసుకుని ఆటలు ఆడి, గెలిచిన టీం పేర్లు కూడా ఆన్‌లైన్లో లేకుండా పోయాయి. వేరే పేర్లు రావడంతో వచ్చిన టీంను వెనక్కు పంపించారు. దీంతో ఈ రెండు టీం సభ్యులు ప్రత్తిపాడు జడ్పీ పాఠశాలలో తమకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించారు. ఆన్‌లైన్లో పేర్లు వస్తేనే మేము ఇక్కడ ఆడించేది.. పేర్లు ఉన్న వారు మాత్రమే ఆడాలి అంటూ అధికారులు ఖరాఖండీగా తేల్చి చెప్పారు. ఇన్ని రోజులు మేము కష్టపడి ప్రాక్టీస్ చేసి ఇప్పుడు మమ్మల్ని వెనక్కు వెళ్లమనడం ఏమిటంటూ క్రీడాకారులు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి క్రీడా కారులను గ్రౌండ్ నుంచి బయటకు పంపించారు.

నిర్లక్ష్యం ఖరీదు రూ.60లక్షల కోట్లు

- ఇకనైనా సహజ వనరుల సాధనకై ఉద్యమించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

గుంటూరు(తూర్పు), జనవరి25: రాష్ట్ర ముగింట నుంచి సహజ వాయివు తరలిపోతుందని, న్యాయబద్ధమైన ధర కోసం రాష్ట్ర పాలకులు అడగడం లేదని, కేంద్రం కూడా పట్టించుకోవడం లేదని కేజీ బేసిన్ గ్యాస్ సాధన సమితి నాయకులు వాపోయారు. 1983లో కృష్ణా-గోదావరి బేసిక్ ఏర్పాటైనప్పటి నుంచి ఇంతవరకు రాష్ట్ర సంపద రూ.60లక్షలు కోట్లు తరలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీ బేసిన్ గ్యాస్, చమురు- ఆంధ్రప్రదేశ్ హక్కు అనే అంశంపై గుంటూరు అరండల్‌పేటలో ఆర్య సమాజ్ భవన్లో కేజీ బేసిన్ గ్యాస్ సాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హజరైన నల్లమడ రైతు సంఘ నాయకులు కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ మోదీ ప్రధాని అయిన తరువాత సహజవనరులు కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి, కనీసం రాష్ట్రాలకు రావాల్సిన వాటాలు కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారని మండిపడ్డారు. కొద్దిగొప్పో ప్రభుత్వరంగ సంస్థపై ఓఎన్‌జీసీ రాయిల్టీ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తుందని, రిలయన్స్ మాత్రం ఒక్క రూపాయి ఇవ్వడం లేదని మండిపడ్డారు. వాటాలపై గతంలో సీఎంలుగా పనిచేసిన రాజశేఖరరెడ్డి, చంద్రబాబునాయుడు, కిరణ్ కుమార్‌లు కేంద్రంపై ఒత్తిడి తెచ్చారని, ప్రస్తుత ప్రభుత్వం మౌనం దాలుస్తుందని పేర్కొన్నారు. కేంద్ర. రాష్ట్ర పభుత్వ మాజీ సలహాదారు మహదేవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంపద రాష్ట్రంలోని ఉందని, ముకేష్ అంబానీ సంపద 30శాతం సంపద కృష్ణా-గోదావరి బేసిన్ నుంచి సమకూరుతుందని వివరించారు. సమావేశంలో పీవీ మల్లిఖార్జునరావు, నాదెండ్ల బ్రహ్మయ్య, నళిని కాంత్, పాటిబండ్ల కోటేశ్వరరావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న కొల్లా రాజమోహన్

1,14,103 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 1,14,103 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 1,19,090 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జాయింట్ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 59,352 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరప కాయలకు ధరలు ఈ విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	20100
నెంబరు. 5	10500	18500
273	12000	19000
341	8700	20000
4884	10500	15000
సూపర్ 10	15000	15000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20500
బ్యాడిగి	8500	20000
దేవనూరు డీలక్స్	9000	19500
తెల్లకాయలు	5000	13000

వైసీపీని సాగనంపితేనే రాష్ట్రానికి విముక్తి

- 1500వ రోజుకు రైతుల ఆందోళనలు


1500ల రోజు దీక్ష సభకు హాజరైన మహిళలు

తుళ్లూరు, జనవరి25: వైసీపీని శాశ్వతంగా ఇంటిలో కూర్చోబెడితేనే రాష్ట్రానికి విముక్తి ఉంటుందని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలుచేస్తున్న ఆందోళనలు గురువారం నాటికి 1500వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ సీఎం జగన్‌రెడ్డి మూడు ముక్కల ఆటతో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనకబాటు తనానికి గురి చేశాడన్నారు. అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకు పోతుంటే, ఏపీ మాత్రం తిరోగమనంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర సంపద అమరావతిని నిర్వీర్యం చేసిన సీఎం జగన్‌రెడ్డిని శాశ్వతంగా ఇంటికి పంపటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం రాజధాని గ్రామాల్లో కొనసాగింది. తుళ్లూరు ధర్నా శిబిరం వద్ద అమరావతి ఉద్యమం 1500వ రోజు అంకెను దీపాలు వెలిగించి ప్రదర్శించారు.

బైబిల్ మిషన్ మహాసభలకు నంబూరు స్టేషన్‌లో రైళ్ల నిలుపుదల

గుంటూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): బైబిల్‌మిషన్ మహాసభలు ఈనెల 26నుంచి ప్రారంభం కానుండటంతో యాత్రీకుల సౌకర్యార్థం పలు రైళ్లకు నంబూరు రైల్వేస్టేషన్‌లో నిలుపుదల సౌకర్యం కల్పిస్తు న్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో సీహెచ్ రాకేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 20 వరకు నెంబరు. 17282 నరసపూర్-గుంటూరు, నెంబరు. 17281 గుంటూరు - నరసపూర్, నెంబరు. 17016 సికింద్రాబాద్ - భువనేశ్వర్, నెంబరు. 17015 భువనేశ్వర్ - సికింద్రాబాద్ విశాఖ ఎక్స్‌ప్రెస్‌లకు నిలుపుదల సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	116, 124, 135
చికెన్ విత్ స్కిన్	218.00
చికెన్ స్కిన్ లెస్	228.00

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

జగన్ మూల్యం చెల్లించుకోక తప్పదు

● టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్



గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): అమరావతికి భూములిచ్చిన రైతులను వేధించిన జగన్ రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ హెచ్చరించారు. రాజధాని అమరావతి రైతుల ఉద్యమం 1500 రోజులకు చేరిన నేపథ్యంలో టీడీపీ నగర కార్యాలయం గురువారం డేగల విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ అనాలోచిత నిర్ణయంతో రాజధాని ప్రాంత రైతులు అనేక మంది చనిపోయారన్నారు. అమరావతిపై వైసీపీ విషం కక్కడమే పనిగా పెట్టుకుందని, రాజధాని నిర్మాణ పనుల్ని నిలిపివేసి చంద్రన్న చేసిన అభివృద్ధిని విధ్వంసంచేశారని మండిపడ్డారు. మరో రెండు నెలల్లో రాష్ట్రంలో రాజకీయాలు మారిపో తాయని, రాజధాని రైతుల కష్టాలు తీరుతాయని డేగల ప్రభాకర్ తెలిపారు.

అమరావతి ఉసురు ఊరికే పోదు

● టీడీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నేత నిమ్మల శేషయ్య



గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): అమరావతి ఉసురు తీసిన పాపం ఊరికే పోదని సీఎం జగన్‌ను టీడీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నేత నిమ్మల శేషయ్య హెచ్చరించారు. అమరావతి ఉద్యమం 1500 రోజులకు చేరిన సందర్భంగా గురువారం వెలగపూడిలో జరిగిన 'అమరావతి సమర శంఖారావం' సభలో ఆయన పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ సీఎం జగన్‌రెడ్డి తన స్వార్థ రాజకీయాల కోసం రాజధాని రైతుల త్యాగాల్ని బలిపెట్టారని ధ్వజమెత్తారు. నేడు అమరావతిని ఈ పరిస్థితుల్లో చూస్తే కడుపు తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో అమరావతికి మంచి రోజులు వస్తాయని భరోసా ఇచ్చారు.

మాట తప్పి మడిమతిప్పిన జగన్

● టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



గుంటూరు, జనవరి25(ఆంధ్రజ్యోతి): ప్రతిపక్ష నేతగా అమరావతిని ఆహ్వానించిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మాటతప్పి మడమ తిప్పారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవమోహనకృష్ణ అన్నారు. అమరావతి ఉద్యమం 1500రోజులకు చేరిన నేపథ్యంలో గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ అనాలోచిత నిర్ణయంతో అనేకమంది చనిపోయారని, రైతులు పడరానిపాట్లు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

అమరావతి రైతులదే అంతిమ విజయం

● టీడీపీ పశ్చిమ నేత తాళ్ల వెంకటేశ్ యాదవ్



గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): అమరావతి రైతులదే అంతిమ విజయమని టీడీపీ గుంటూరు పశ్చిమ నేత తాళ్ల వెంకటేశ్‌యాదవ్ అన్నారు. అమరావతి ఉద్యమం 1500వ రోజుకు చేరిన సందర్భంగా నిర్వహించిన అమరావతి సమర శంఖారావం సభకు ఆయన సంఘీభావం తెలిపారు. చంద్రబాబుని నమ్మి రాజధాని కోసం రైతులు 33వేల ఎకరాలిస్తే, జగన్‌రెడ్డి మూడు రాజధానుల పేరుతో ఆ రైతుల త్యాగానికి విలువలేకుండా చేశాడని మండిపడ్డారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి అమరావతే రాజధాని అని అసెంబ్లీలో ప్రకటించాలని డిమాండ్ చేశారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న క్రెడాయ్ నాయకులు శివారెడ్డి, రాము తదితరులు

నేటి నుంచి క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్ పో

గుంటూరు(కార్పొరేషన్), జనవరి 25: క్రెడాయ్ గుంటూరు చాప్టర్ 7వ ప్రాపర్టీ ఎక్స్‌పోను ఈనెల 26, 27, 28 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం ఈ మేరకు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ప్రాపర్టీ షోలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. బిల్డర్లు, బ్యాంకర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ ప్రాపర్టీ షో ని నిర్వహిస్తున్నామన్నారు. క్రెడాయ్ గుంటూరు చాప్టర్ ప్రెసిడెంట్ మామిడి రాము మాట్లాడుతూ 7వ ప్రాపర్టీ షోని గుంటూరులోని రింగ్ రోడ్డు సిద్ధార్థ గార్డెన్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రాపర్టీ షోలో మంత్రులు ఆదిమూలపు సురేష్, అంబటి రాంబాబు, విడదల రజిని, నగరమేయర్ మనోహర్ నాయుడు, ఎంపీ అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు. మొత్తం ప్రాపర్టీ షోలో 80 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో క్రెడాయ్ గుంటూరు వైస్ ప్రెసిడెంట్ మెట్టు సాంబశివరెడ్డి, కార్యదర్శి తియ్యగూర వినోద్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ శివ నాగేశ్వరరావు, రమాకాంత్, కన్వీనర్ వెంకట్‌రెడ్డి, ఈసీ సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, బోనా శివనాగ బాబు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు సర్కిల్ ఎస్ఏవోగా రామిరెడ్డి..

గుంటూరు, జనవరి 25: ఏపీసీపీడీసీఎల్ గుంటూరు సర్కిల్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పాశం రామిరెడ్డి గుంటూరు సంగడిగుంట విద్యుత్ భవన్‌లోని చాంబర్‌లో గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో గుంటూరు సర్కిల్ ఎస్ఏవోగా ఆయన సుదీర్ఘకాలం పని చేశారు. తాజాగా బాధ్యతలు స్వీకరించిన రామిరెడ్డిని అకౌంట్స్ విభాగం అధికారులు, ఉద్యోగులు పలువురు అభినందనలు తెలియజేశారు.

వైసీపీకి భరత్‌రెడ్డి

గుడ్‌బై

గుంటూరు, జనవరి 25: జిల్లాలో వైసీపీ పార్టీకి చెందిన యువత నేత, సిమ్స్ కాలేజీ అధినేత బీ భరత్‌రెడ్డి ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. గురువారం టీడీపీ నారా లోకేశ్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈవిషయం నగరంలో చర్చనీయాంశంగా ఉంది.

నేడు ఏపీ ఆర్యవైశ్య మహాసభ

ప్రమాణ స్వీకారం

గుంటూరు, జనవరి 25: ఏపీ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం ఏటుకూరు రోడ్డులోనున్న వివాహ కన్వెన్షన్‌లో జరుగనుంది. మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ కాగా వర్కింగ్ ప్రెసిడెంట్ తిరివీధి ప్రకాశ రావు, ప్రధాన కార్యదర్శిగా శేగు షణ్ముఖరావు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర కార్యవర్గంతో అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం కూడా జరుగుతుందని నాయకులు తెలిపారు. ఆర్యవైశ్య పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు.

అభివృద్ధిని అటకెక్కించిన ఎమ్మెల్యే ముస్తఫా

● తాగునీటి సమస్యను ఏనాడు పట్టించు కోలేదు
● టీడీపీ గుంటూరు తూర్పు ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్



మరమ్మతు పనులను పరిశీలిస్తున్న నసీర్

గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): గుంటూరు తూర్పులో పదేళ్లుగా వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫా అభివృద్ధిని అటకెక్కించాడని టీడీపీ గుంటూరు తూర్పునియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ మండిపడ్డారు. పొన్నూరు రోడ్డులోని వాటర్ ట్యాంకుల వద్ద చేపట్టిన పైప్‌లైన్ల మరమ్మతు పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుంటూరు నగరానికి తాగునీటిని సరఫరా అందించే రిజర్వాయర్ అధ్వాన స్థితికి చేరుకుందని, తూర్పు నియోజకవర్గంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా తాగు నీటి సమస్యను ఎప్పుడూ పట్టించుకోదని ఆరోపించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు వెల్చూరి కిరణ్, యాసీన్, ఖాసీం మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పైపులైను మరమ్మతు పనులను పరిశీలించిన కమిషనర్

గుంటూరు(కార్పొరేషన్): నగరంలోని బీఆర్ స్టేడియం రిజర్వాయర్ వద్ద తాగునీటి ప్రధాన పైప్‌లైను లీకు మరమ్మతు పనులను గురువారం కమిషన్ కీర్తిచేకూరి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా నగరంలోని తాగునీటి ప్రధాన పైప్‌లైన్ల మరమ్మతులను ప్రాధాన్యతాక్రమంలో పూర్తిచేయడానికి అన్నిచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంజనీరింగ్ అధికారులు అన్ని పైపులైన్లను పరిశీలించి, మరమ్మతు లుంటే, వెంటనే చేపట్టడానికి యాక్షన్‌ప్లాన్ సిద్ధంచేయాలని ఎస్ఈని ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టరుకి స్పష్టం చేశారు. పనులను గురువారం సాయంత్రానికి పూర్తిచేసి శుక్రవారం నుంచి తాగునీరు సర ఫరాకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు.

పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

●పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు
● తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

గుంటూరు(తూర్పు),జనవరి25: రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డీ.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు గురువారం గుంటూరు పశ్చిమ కార్యాలయం ఎదుట పెన్షనర్లు ధర్నా చేపట్టారు. ధర్నాను జిల్లా జేఏసీ ఘంటశాల శ్రీనివాసరావుతో కలసి ఆయన ప్రారంభించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమస్యలపై అనేకమార్లు ప్రభుత్వ పెద్దలను కలిసినా ఫలితం లేకుండా పోయిందని, దీంతో ఆందోళన బాట పట్టామని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైన 11వపీఆర్సీలో తగ్గించిన అదనపు క్వాంటంను తిరిగి యథావిధిగా గతంలో మాదిరిగానే 70,75 సంవత్సరాలు నిండిని వారికి వరుసగా 10 శాతం, 15శాతంకు పునరుద్ధరించాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న బకాయిలును చెల్లించి, గుర్తింపు పొందిన ఆస్పత్రిల్లో అన్నిరకాల వైద్యసేవలు అందించాలని పేర్కొన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ పరిధి రూ 2 లక్షల నుంచి రూ5లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 5న విజయవాడలో చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పెన్షనర్ల పోరాటానికి జేఏసీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం పశ్చిమ తహసీల్దారు సాంబశివరావుకు పెన్షనర్లు వినతిపత్రం అందజేశారు. నిరసనల్లో సంఘ రాష్ట్ర కార్యదర్శి జీ ప్రభుదాస్, కోశాధికారి ఆర్‌పీ శర్మ, పలు సంఘాల నాయకులు కే నరసింహారెడ్డి, సతీష్, జోజయ్య, పార్థసారధి, తిరుపతయ్య, పరమేశ్వరరెడ్డి, వీరబ్రహ్మం పాల్గొన్నారు.

ప్రమాదకరంగా భూహక్కు చట్టం

● జనసేన పార్టీ నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేష్

గుంటూరు, జనవరి 25: వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం ప్రజల ఆస్తులకు ప్రమాదకరంగా మారుతుందని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరెళ్ల సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం భూహక్కు చట్టం రద్దు చేయాలని కోరుతూ జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులు చేపట్టిన నిరాహార దీక్షను ఆయన సందర్శించి వారికి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ చట్టంతో ప్రజల ఆస్తులకు ఏవిధమైన భద్రత ఉండదని సురేష్ తెలిపారు. వైసీపీ నేతలు ఈ ఐదేళ్లల్లో దోచుకున్న, కబ్జా చేసిన భూములను చట్టబద్ధం చేసుకొనేందుకు ఈ భూ హక్కు చట్టం తెచ్చారని ఆయన మండిపడ్డారు. ప్రజలు కష్టార్జితంతో సంపాదించుకున్న ఆస్తులపై ప్రభుత్వ పెత్తనం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు కావడం లేదని, జగన్‌రెడ్డి రాజ్యాంగం అమలవుతోందని నేరెళ్ల సురేష్ ధ్వజమెత్తారు. ఈ చట్టం రద్దు చేసే వరకు న్యాయవాదులు చేపట్టే పోరాటాలకు జనసేన పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. గురువారం నాటి నిరహార దీక్షలో న్యాయవాదులు కృష్ణయ్య, ఎన్ హనుమంతరావు, వీ కోటేశ్వరరావు, బండ్ల గోపి, బీ.అశోక్‌కుమార్, జీ సురేష్, బీ శ్రీనివాస్, బీ సాయిచంద్, పీ సాయిశృతి, బీ జ్ఞానేశ్వరి, సీహెచ్ నిర్మల, అడపా శిరీష, తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములను లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర

●వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ. వెంకటేశ్వరు



సమావేశంలో మాట్లాడుతున్న వీ. వెంకటేశ్వర్లు

గుంటూరు(తూర్పు), జనవరి25: పరిశ్రమల పేరుతో పేదలు, దళితులకుచెందిన అసైన్డ్ భూములన్నీ లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం లాక్కుంటుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ.వెంకటేశ్వరు తెలిపారు. గురువారం బ్రాడీ పేటలో కొరటాల సత్యనారాయణహాల్లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూసేకరణలో పట్టా భూములతో సమానంగా అసైన్డ్ భూములకు నష్టపరిహారం ఇవ్వలేమని రాష్ట్రప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారత్‌బచావో జిల్లా నేత సమతప్రపుల్ల ఉపాధ్యాయ, సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, పలువురు రైతుసంఘాల నేతలు మాట్లాడుతూ.. రైతులను, ఐక్యంచేసి ఈఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈమని అప్పారావు, జెట్టి బాలరాజు, కంచుమాటి అజయ్, వై నేతాజీ, కే.విఠల్‌రెడ్డి, ఈశ్వరరావు, బీ.కోటేశ్వరీ, కాటంరాజు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



యువజన జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీలో పాల్గొన్న యువత

అమరావతి పరిరక్షణ యువజన జేఏసీ బైక్ ర్యాలీ

గుంటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధాని పరిరక్షణ మహోద్యమం 1500వరోజు పూర్తిచేసుకున్న సందర్భంగా అమరావతి పరిరక్షణ యువజన జేఏసీ ఆధ్వర్యంలో రైతులకు సంఘీభావంగా గుంటూరులో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బృందావన్ గార్డెన్స్ నుంచి ప్రారంభమైన ర్యాలీ లక్ష్మీపురం, లాడ్జిసెంటర్ శంకరవిలాస్ మీదగా హిందు కళాశాల సెంటర్లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకూ సాగింది. అక్కడ అమరజీవి విగ్రహానికి యువనేతలు నివాళులర్పించి కలెక్టరేట్ ఎదుట ఉన్న తెలుగు తల్లి విగ్రహం వద్దకు చేరుకున్నారు. అమరావతి రాజధాని ఉద్యమంలో అసువులు బాసిన రైతులకు శ్రద్ధాంజలిగా మౌనం పాటించారు. కార్యక్రమంలో యువజన జేఏసీ కన్వీనర్ రావిపాటి సాయికృష్ణ, జేఏసీ కన్వీనర్ గడ్డం మార్టిన్ లూథర్‌కు ఆ ర్యాలీ అంకితమన్నారు. షేక్ జిలాని, ఫిరోజ్, రావిళ్ల వెంకట కోటయ్య, శ్రీనివాసరావు, సుబ్బారావు పాల్గొన్నారు.



ఇళయరాజా కుమార్తె భవతారిణి మృతి



ప్రముఖ సంగీత దర్శకుడు, 'ఇసైజ్ఞాని' ఇళయరాజా కుమార్తె, సంగీత దర్శకురాలు, నేపథ్యగాయని భవతారిణి (47) కేన్సర్ కారణంగా గురువారం సాయంత్రం 5.20 గంటల సమయంలో శ్రీలంకలో మృతి చెందారు. ఐదు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను ఆయుర్వేద చికిత్స కోసం సోదరుడు, సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా శ్రీలంకకు తీసుకెళ్ళారు. అక్కడి వైద్యులు కేన్సర్ నాలుగో దశగా గుర్తించి చికిత్స అందిస్తూ వచ్చారు. ఈ క్రమంలో ఆమె గురువారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. తన తండ్రి ఇళయరాజా సంగీతం అందించిన 'భారతి' అనే చిత్రం కోసం ఆమె పాడిన పాటకు ఉత్తమ నేపథ్యగాయనిగా 2000 సంవత్సరంలో జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత పలు చిత్రాల్లో సినిమా పాటలను ఆలపించారు. అంతేకాకుండా, ఆమె సంగీత దర్శకురాలిగా కూడా కొనసాగుతున్నారు. చెన్నై నగరంలోని రోసరీ మెట్రిక్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసిన ఆమె... నటి రేవతి దర్శకత్వం వహించిన 'మిత్ర మై ఫ్రెండ్' అనే చిత్రం ద్వారా సంగీత దర్శకురాలిగా, 'రాసయ్య' అనే చిత్రం ద్వారా గాయనిగా వెండితెరకు పరిచయమయ్యారు. తన తండ్రి ఇళయరాజా, సోదరులు కార్తీక్ రాజా, యువన్ శంకర్ రాజా సంగీతం సమకూర్చిన చిత్రాల్లోనే నేపథ్యగానం చేశారు. ఆమె దాదాపు 20కి పైగా చిత్రాలకు పాటలు పాడారు. అలాగే, 2002లో సంగీత దర్శకురాలిగా పరిచయమైన ఆమె.. దాదాపు పది చిత్రాలకు సంగీతం అందించారు. వీటిలో రెండు హిందీ చిత్రాలు కూడా ఉన్నాయి. 2019లో ఆమె చివరగా 'మాయాండి' అనే చిత్రానికి సంగీతం అందించగా, ఇపుడు మూడు చిత్రాలకు సంగీతం అందించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. కాగా, ఇళయరాజా కూడా శ్రీలంకలోనే ఉన్నారు. శనివారం శ్రీలంకలో ఇళయరాజా మ్యూజిక్ ఫెస్ట్ కార్యక్రమం జరగాల్సి ఉండగా, ఇందుకోసం ఆయన అక్కడకు వెళ్ళారు. భవతారిణి మృతదేహాన్ని శుక్రవారం నగరానికి తీసుకునిరానున్నారు. భవతారిణి భర్త శబరి రాజ్ వ్యాపారవేత్త.

- చెన్నై(ఆంధ్రజ్యోతి)

కాన్ఫిడెంట్‌గా ఉన్నా

రవి కస్తూరి



'ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. యాక్షన్, ఎమోషన్ అంశాలతో పాటు ఫ్యామిలీ డ్రామా కూడా ఉంది. జీవితం చాలించాలనుకొనే ఓ వ్యక్తి దాన్ని ఎలా అధిగమించాడనే అంశాన్ని చిత్రంలో చూపించాం. సినిమా ప్రారంభం నుంచి దీనిపై కాన్ఫిడెంట్‌గా ఉన్నా' అన్నారు నిర్మాత రవి కస్తూరి. గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన 'గేమ్ ఆన్' చిత్రాన్ని ఆయన దయానంద్ దర్శకత్వంలో నిర్మించారు. ఫిబ్రవరి 2న ఈ సినిమా విడుదలవుతున్న సందర్భంగా గురువారం రవి మీడియాతో మాట్లాడారు. 'ఆస్ట్రేలియాలో వ్యాపారాలు చేస్తూ ఈ చిత్ర నిర్మాణం చూసుకోవడం చాలా ఛాలెంజింగ్‌గా అనిపించింది. కంటెంట్ మీద మాకు పూర్తి నమ్మకం ఉంది. ఫస్ట్ కాపీ చూసి హ్యాపీగా ఫీలయ్యా. ఇకపై నిర్మాతగా కొనసాగాలనుకుంటున్నా. ఇప్పటికే రెండు కథలు విన్నా. ఈ సినిమా రిలీజ్ అయ్యాక వాటిని అనౌన్స్ చేస్తాం' అని చెప్పారు.













బీసీల ద్రోహి జగన్

నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామాంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రామాంజనేయులు

పెదనందిపాడు, జనవరి 25 : నా బీసీలు అని చెప్పే జగన్ బీసీలకు తీవ్ర అన్యాయం చేశాడని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బి.రామాంజనేయులు ఆరోపించారు. స్థానిక సోమేశ్వరస్వామి కాలక్షేప కల్యాణ మండపంలో గురువారం రాత్రి జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల నుంచి వచ్చిన నాయకుల నుంచి టీడీపీ - జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలో ప్రవేశపెట్టాల్సిన అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. కులాల వారీగా గతంలో ఇచ్చిన పథకాలను తిరిగి కొనసాగించాలని, 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఈ ప్రాంతంలో రైతులకు ప్రధాన సమస్య గుంటూరు ఛానెల్ పొడిగింపు అని దీనిని అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తి చేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అభివృద్ధి చెందాలంటే ఆర్థిక సామాజిక రాజకీయాలు అవసరమని దానిని బీసీలకు అందించిన ఘనత టీడీపీదేనన్నారు. నాలుగున్నరేళ్ళ పాలనలో రాష్ట్రంలో బీసీలపై జరిగిన దాడులపై సీఎం నోరు విప్పకపోవడం దురదృష్టకరమన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలంతా వైసీసీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కొర్రపాటి నాగేశ్వరరావు, టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాసరావు, తమ్మిశెట్టి రమాదేవి, నియోజకవర్గ బీసీ సంఘ అధ్యక్షుడు పాపాచారి, బీసీ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేశ్ సంక్షేమ కార్యక్రమాలు భేష్

● రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య



అన్న క్యాంటిన్ వద్ద రైతుసంఘాల నాయకులతో కలిసి భోజనం చేస్తున్న ముమ్మనేని

దుగ్గిరాల, జనవరి 25 : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు నారా లోకేశ్ వంటి విజన్ ఉన్న నాయకుడు మంగళగిరి నుంచి పోటీ చేయడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య అన్నారు. ఇటీవల శుభం కోల్డ్‌స్టోరేజిలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు వచ్చిన ముమ్మనేని, స్థానిక రైలు పేటలో నూతనంగా ప్రారంభించిన అన్నక్యాంటిన్‌లో భోజనం చేశారు. భోజనం ఎంతో బాగుందని చెప్పిన ముమ్మనేని మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా విశేష ఆదరణతో అందరి దృష్టి తనవైపు తిప్పుకున్న లోకేశ్ ఎమ్మెల్యే కాకుండానే సంక్షేమ పథకాలు అమలు చేయడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వంలో ఉన్నట్లుగానే 20రకాల సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పెద్దాయన ఎన్టీఆర్ మనవడిగా ఆయన ఆశయాలకు అనుగుణంగా పేదలు, ముఠా కార్మికులు, ఇతర పరిశ్రమల్లో పనిచేసే వారు ఎక్కువగా ఉన్న రైలుపేటలో అన్నక్యాంటిన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లోకేశ్‌ను గెలిపిస్తే భవిష్యత్తులో నియోజకవర్గ అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరని అన్నారు. లోకేశ్‌కు అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆకాంక్షించారు.

గుంటూరులో షర్మిల సభను విజయవంతం చేయాలి

● కొరివి వినయ్ కుమార్

ప్రత్తిపాడు, జనవరి 25: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా తొలిసారి గుంటూరు లో పర్యటిస్తున్న షర్మిల సభను విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొరివి వినయ్‌కుమార్ కోరారు. 26వ తేదీ మధ్యాహ్నం ఉమ్మడి గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

నాలుగో దశకు చేరిన మంగళగిరి ప్రీమియర్ లీగ్



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేస్తున్న టీడీపీ నేతలు


మంగళగిరి, జనవరి 25: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరి బైపాస్ రోడ్డు వెంబడి బోగి ఎస్టేట్స్‌లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 పోటీలు గురువారం నుంచి నాలుగో దశకు చేరుకున్నాయి. 17వ రోజు పది జట్ల మధ్య ఐదు మ్యాచ్‌లు జరిగాయి. డాడీ ఎఫ్‌సీ (జేఎస్ఆర్) జట్టుపై వల్లభనేని వెంకట్రావు యూత్, పెనుమూలి క్రికెటర్స్‌పై అన్‌స్టాపబుల్, కుప్పరావు కాలనీ జట్టుపై సీకే వారియర్స్, సీహెచ్‌వీ పాలెం అంబేద్కర్ యూత్ జట్టుపై బాషా 786, లోకల్ ఎలెవన్‌పై యూసీ ఎలెవన్ జట్లు విజయం సాధించాయి. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్ సహకారంతో రూ.2 వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసాపత్రాలు అందజేశారు. విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ.2 లక్షలను తెలుగుమహిళ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మాలపాటి పుల్లయ్య చౌదరి, ద్వితీయ బహుమతిగా రూ.లక్షను టీడీపీ నేత ఇట్టా పెంచలయ్య, తృతీయ బహుమతిగా రూ.50 వేలను ఎర్రబాలెం గ్రామ టీడీపీ కమిటీ సహకారంతో అందించనున్నారు.

మంగళగిరి అర్బన్ సీఐగా శ్రీనివాసరావు



మంగళగిరి సిటీ, జనవరి 25: మంగళగిరి అర్బన్ సీఐగా మద్రేడు శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడి సీఐగా విధులు నిర్వర్తించిన మల్లికార్జునరావు బాపట్ల జిల్లా సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ సెల్ సీఐగా బదిలీ అయ్యారు. కాగా, శ్రీనివాసరావు గతంలో తెనాలి, బాపట్లలో పనిచేసి ప్రస్తుతం గుంటూరు జిల్లా స్పెషల్ బ్రాంచి సీఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై మంగళగిరి అర్బన్ సీఐగా వచ్చారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావుకు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ప్రత్తిపాడు సీఐగా నిస్సార్ బాషా



ప్రత్తిపాడు, జనవరి 25: ప్రత్తిపాడు సీఐగా మహమ్మద్ నిస్సార్ బాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన సుబ్బారావు బదిలీ కావడంతో ఆయన స్థానంలో గుంటూరు సీసీఎస్ నుంచి నిస్సార్ బాషా ప్రత్తిపాడు వచ్చారు.

పారా లీగల్ వలంటీర్ల ఎంపికకు దరఖాస్తులు

మంగళగిరి, జనవరి 25: జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి చైర్మన్, ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వైవీఎస్‌బీజీ పార్థసారధి ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ కోర్టుల్లో పారా లీగల్ వలంటీర్ల నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ ఇందులో భాగంగా మంగళగిరి కోర్టుల పరిధిలో కూడా స్థానిక ఎంఎల్ఎస్‌ఏ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వై నాగరాజ దరఖాస్తులు ఆహ్వానించారు. అభ్యర్థులు కనీసం మెట్రిక్యులేషన్ / పదో తరగతి పాసై ఉండాలని పారా లీగల్ వలంటీర్లు సామాన్య ప్రజలకు, న్యాయసేవల సంస్థలకు మధ్య అంతరాన్ని పూడ్చేందుకు మధ్యవర్తిగా వ్యవహరించే వారధి వంటివారని సీనియర్ సివిల్ జడ్జి నాగరాజ అన్నారు. పారా లీగల్ వలంటీర్ల ఎంపికకు ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లు, ఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థులు, ఉపాధ్యాయులు అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యులు, విద్యార్థులు, లా విద్యార్థులు కూడా అర్హులేనని, ఫిబ్రవరి 6వ తేదీలోపు మంగళగిరి కోర్టులోని ఎంఎల్ఎస్‌సీ కార్యాలయంలో పోస్టు ద్వారా వ్యక్తిగతంగా ఫైలింగ్ బాక్స్ ద్వారా దరఖాస్తులు అందజేయవచ్చని న్యాయమూర్తి తెలిపారు. వివరాలకు ఎంఎల్ఎస్‌సీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

రైతుల ఆవేదన ప్రభుత్వానికి పట్టడం లేదా?

● 1500 రోజులకు చేరిన రైతులు, మహిళల ఆందోళనలు



తాడికొండలో నిరసనలు వ్యక్తం చేస్తున్న మహిళలు, రైతులు

తాడికొండ, జనవరి 25: రాజధాని అమరావతి కోసం భూములు త్యాగాలు చేసిన రైతులు పడుతున్న ఆవేదన ప్రభుత్వానికి పట్టడం లేదా? అని రైతులు, మహిళలు ప్రశ్నిస్తున్నారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా, రాజధాని రైతులకు మద్దతుగా, బిల్డ్ అమరావతి పేరిట తాడికొండలో రైతులు, మహిళలు చేస్తున్న ఆందోళనలు గురువారం నాటికి 1500 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతు పక్షపాతిని అని చెప్పి ఎన్నికల తరువాత అదే రైతులకు మూడు రాజధానుల పేరుతో వెన్నుపోటు పొడిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి విషయంలో వైసీపీ చేసిన ప్రతి ఆరోపణ కోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు. వ్యక్తిపై ఉన్న కక్షను రైతులుపై చూపెట్టడం సరి కాదన్నారు. మూడు రాజధానులతో రాష్ట్ర ప్రజలతో పాటు రాష్ట్రం నష్టపోతుందన్నారు. పెట్టుబడిదారులు రాష్ట్రానికి రాక పరిశ్రమలు లేక అభివృద్ధి లేక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుంటుపడిందన్నారు. అప్పులు చేసి రాష్ట్రాన్ని నట్టేట ముంచేస్తున్నారని ఆరోపించారు. శాంతియుతంగా అమరావతి కోసం నిరసన వ్యక్తం చేస్తున్న రైతులపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. మూడు రాజధానుల ప్రకటనతో రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా గట్టి దెబ్బ తగిలిందన్నారు. రాజధానుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మూడు రాజధానుల ప్రకటనను వెనక్కు తీసుకునే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.

శాస్త్ర సాంకేతికతతోనే పురోగతి సాధ్యం

● సీఎస్ఐఆర్ మాజీ డీజీ గిరీష్ సాహ్ని



మాట్లాడుతున్న డాక్టర్ గిరీష్

మంగళగిరి సిటీ, జన వరి 25: శాస్త్ర సాంకేతిక రంగాలతోనే శాస్త్రీయ పురోగతి సాధ్యమని, సైన్స్ అండ్ టెక్నాలజీ లేనిదే ఏ దేశమైనా అభివృద్ధి చెందలేదని కౌన్సిల్ ఆఫ్ సైంటి ఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ గిరీష్ సాహ్ని అన్నారు. మంగళగిరిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం సాయంత్రం జరిగిన యూనివర్సిటీ 17వ విశిష్ట ప్రసంగ కార్యక్రమానికి హాజరైన ఆయన శాస్త్ర సాంకేతికత, శాస్త్రీయ పురోగతి, పరిశోధనలకు పెరుగుతున్న ఆదరణ అనే అంశాలపై ప్రసంగించారు. శాస్త్ర సాంకేతికరంగ పరిశోధనలకు భారత ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. యువత పరిశోధనలు, కొత్త ఆలోచనలకు పదును పెట్టి కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఎస్ఆర్ఎం ఉపకులపతి ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా మాట్లాడుతూ వర్సిటీ తరపున పరిశోధనలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, సహకారాన్ని గురించి వివరించారు. ఎస్ఆర్ఎం సలహాదారు వజ్జా సాంబశివరావు, రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డి.నారాయణరావులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన భారత సైనిక కుటుంబాల అమరవీరుల ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆచార్య మనోజ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఆర్ఎం ఇన్‌చార్జి రిజిస్ట్రార్ కల్లూరి వినాయక్, రీసెర్చ్ డీన్ రంజిత్‌థాపా తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మోతడక(తాడికొండ), జనవరి 25: ఓటు కలిగిన ప్రతిఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థ పారదర్శకంగా ఉండాలనే లక్ష్యంతో యువతను భాగస్వామ్యం చేయాలని ఓటు ప్రాముఖ్యాన్ని వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తుందన్నారు. మన దేశంలో ఓటు వేయని వారు 30 శాతం ఉన్నారని, అది సున్నాకు రావాల్సిన అవసరం ఉందన్నారు. దేశాభివృద్ధికి పాటుపడే ప్రజాప్రతి నిధులను ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు ద్వారా ఎన్నోకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగ శ్రీనివాసరావు, సుంకర శాంతిప్రియ, ప్రొఫెసర్ ఏ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ గాంధీ, సుస్మిత, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

28న నిడమర్రులో వైద్య శిబిరం

మంగళగిరి సిటీ, జనవరి 25: మానవ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన నిడమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వంగర సురేష్‌కుమార్ తెలిపారు. బీపీ, షుగర్, గుండె జబ్బులు, నరాలు, నాడీ, కీళ్లు, ఎముకలు, చిన్న పిల్లలు, గైనకాలజీ, చర్మ, మూత్రపిండాలు, కేన్సర్, నేత్ర, దంత తదితర విభాగా లకు సంబంధించి వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు.



బూత్‌లెవల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఈఆర్‌వో లక్ష్మీకుమారి, శివారెడ్డి

ఓటు వినియోగంపై అవగాహన

తాడేపల్లి టౌన్, జనవరి 25: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం తాడేపల్లిలో ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంటీఎంసి ఎన్నికల నమోదు అధికారి ఏ లక్ష్మీకుమారి, సహాయ ఎన్ని కల అధికారి బి శివారెడ్డి ఆధ్వర్యంలో తాడేపల్లి కార్యాలయం వద్ద బూత్ లెవల్ అధికారులు, ఇతర సిబ్బందితోపాటు ఓటు ప్రాధాన్యత తెలిపే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం లక్ష్మీకుమారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో చేయాల్సిన ఏర్పాట్లు, కనీస అవసరాల గురించి, దివ్యాంగులు, వయో వృద్ధులు తమ ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం గురించి అవగాహన కల్పించారు.

చిరువ్యాపారికి టిఫిన్ బండి పంపిణీ



టిఫిన్ బండి పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

తాడేపల్లి టౌన్, జనవరి 25: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు 15వ వార్డు రామాలయం వద్ద సంకుల కళ్యాణ్‌కు టిఫిన్ బండిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావుయాదవ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీల అభ్యర్థులను గెలిపించాలని చంద్రబాబునాయుడును సీఎం చేయాలని లోకేశ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దానబోయిన సుందరరావుయాదవ్, ఢిల్లీ రామారావు, బుర్రముక్కు శ్రీనివాసరెడ్డి, తాడిబోయిన భాస్కర్, గోపి, షేక్ మస్తాన్ వలి, భాగ్యలక్ష్మి, చంద్రమౌళి, నాగూర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కమిటీల నిర్మాణం పూర్తిచేయాలి

● జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న మున్నంగి నాగరాజు

మంగళగిరి, జనవరి 25: ఎస్సీ వర్గీకరణ బిల్లు తుది దశలో వుందని, ఈ క్రమంలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేసేందుకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అన్ని కమిటీల నిర్మాణం పూర్తిచేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి నాగరాజు సూచించారు. మంగళగిరి పెన్షనర్స్ హాల్లో గురువారం జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్యనేతల సమావేశంలో ఆయన ప్రసంగించారు. సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ అంశంపై వాదనలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మాదిగలను చైతన్యవంతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమీక్ష నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మంద కృష్ణ మాదిగ మూడు దశాబ్దాల పోరాటానికి త్వరలోనే ఫలితం రానుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాట్లాడుతూ వర్గీకరణ అంశం విచారణకు రాబోతున్న నేపథ్యంలో ఏపీ సీఎం జగన్ వర్గీకరణకు అనుకూలంగా సీనియర్ న్యాయవాదిని నియమించాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ అంశం పూర్తయ్యే వరకు రాష్ట్రంలో ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టరాదని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నేతలు చందోలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ఘనుడు జగన్ : టీడీపీ

కాకుమాను, జనవరి 25: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ఘనుడుగా సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోతారని మండల టీడీపీ నాయకులు ఆరోపించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల నాయకులు మాట్లాడుతూ 56 నెలలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశానని, ప్రజలు దిగిపోమంటే దిగిపోతానని సీఎం జగన్ చెప్పడం ఆయనలోని నైరాశ్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లా వీరయ్య చౌదరి, మండల పార్టీ అధ్యక్షుడు నువ్వుల సునీల్ చౌదరి, మాజీ ఎంపీపీ మామిళ్లపల్లి రాంగోపాల్, బోడపాటి ప్రసాద్, పూర్ణచంద్రరావు, అగస్టీన్, తదితరులు పాల్గొన్నారు.

భావనారుషి కల్యాణం ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

మంగళగిరి సిటీ, జనవరి 25: పాతమంగళగిరి పద్మశాలీయ బహూత్తమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14వ తేదీన భద్రావతీ సమేత భావనారుషి స్వామివార్ల కల్యాణ మహోత్సవం జరుగనుంది. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు, క్యాలెండర్లను గురువారం పాత మంగళగిరి పద్మశాలీయ కల్యాణ మండపంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు తదితరులు ఆవిష్కరించా రు. ఈ ఏడాది జరిగే స్వామివారి కల్యాణ మహోత్సవానికి కమిటీ ప్రతిష్ఠాత్మ కంగా ఏర్పాట్లు చేస్తుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

మలినేనిలో జాతీయ ఓటర్ల దినోత్సవం

● ఓటు హక్కు వినియోగంలో యువత పాత్ర కీలకం

● హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు



ప్రసంగిస్తున్న రంగరాజు

వట్టిచెరుకూరు, జనవరి 25: యువత నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రముఖ న్యాయవాది, హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు పిలుపునిచ్చారు. మండలం పరిధి పుల్లడిగుంట సమీపంలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. డీన్ ఆఫ్ అకాడమిక్స్ ప్రొఫెసర్ జె.కిషోర్‌బాబు మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యతగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె.అప్పారావు, డైరెక్టర్ శ్రీనివాసకుమార్, డీన్ ఆఫ్ అడ్మిషన్స్ పి.రమేష్ బాబు, ఎంబీఏ విభాగాధిపతి పి.కల్యాణ చక్రవర్తి, ఎంబీఏ, బీటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య మనుగడలో ఓటు హక్కు కీలకం

● కేంద్ర మంత్రి భారతి ప్రవీణ్ పవార్

● ఎయిమ్స్‌లో ఓటు హక్కు ప్రాముఖ్యతపై సదస్సు



కొత్తగా ఓటు హక్కు పొందిన ఎయిమ్స్ విద్యార్థులకు ఓటు కార్డులు అందజేస్తున్న మంత్రి భారతి ప్రవీణ్ పవార్

మంగళగిరి సిటీ, జనవరి 25: ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడ సాగించడంలో ఓటు హక్కు కీలకమని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరి ఎయిమ్స్‌లో గురువారం ఓటు హక్కు ప్రాముఖ్యతపై వైద్య విద్యార్థులతో సదస్సు నిర్వహించారు. కొత్తగా ఓటు హక్కు పొందిన వైద్య విద్యార్థులకు ఓటరు కార్డులను మంత్రి భారతి ప్రవీణ్‌పవార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు వంటిదన్నారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా సరైన ప్రజా ప్రతినిధులను చట్టసభలకు పంపించే అవకాశం కలుగుతుందని చెప్పారు. వైద్య విద్యార్థులను ఆరోగ్య సంరక్షణ యోధులుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి ఎయిమ్స్ అధ్యక్షుడు డాక్టర్ టీఎస్ రవికుమార్, డైరెక్టర్ అండ్ సీఈవో డాక్టర్ మధబానందకర్, అకడమిక్స్ డీన్ డాక్టర్ శ్రీమంత్‌కుమార్ దాస్, ఎగ్జామ్స్ డీన్ డాక్టర్ దేశు రామమోహన్, రీసెర్చ్ డీన్ డాక్టర్ దీప్తి వేపకొమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినీత్ థామస్ అబ్రహం, డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్ వైద్య సేవల్లో దశల వారీగా పురోగతి

మంగళగిరి ఎయిమ్స్ దినదినాభివృద్ధి చెందుతుందని, రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో దశల వారీగా పురోగతి సాధిస్తుందని కేంద్ర మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ చెప్పారు. మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిని గురువారం సందర్శించిన అనంతరం మంగళగిరి పట్టణంలోని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా నవనీత్ కృష్ణారెడ్డి నివాసానికి ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ పవార్ విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంగళగిరిలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన ఎయిమ్స్ వైద్యశాల ఆరు వసంతాలు పూర్తిచేసుకుందన్నారు. ఎయిమ్స్‌లో యూజీ, పీజీ విద్యార్థులు నూతన పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలే లక్ష్యంగా విద్య ను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, సీనియర్ నేతలు చందు సాంబశివరావు, మాగంటి సుధాకర్ యాదవ్, పాటిబండ్ల రామకృష్ణ, జగ్గారపు శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ కన్వీనరు పంచుమర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలకు రాష్ట్రంలో అధిక ప్రాధాన్యం

పెదనందిపాడు, జనవరి 25: రాష్ట్రంలో బీజేపీ ఒక్క ప్రజాప్రతినిధి లేనప్పటికీ మిగతా రాష్ట్రాలకు పోటీగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని కేంద్ర మంత్రి డాక్టర్ భారతీ ప్రవీణ్ పవార్ అన్నారు. స్థానిక పీఏఎస్ కళాశాలలో గురువారం వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో 2,044 సభల్లో 92వేల మంది లబ్ధిదారులను భాగస్వాములను చేశామన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టి అర్హులైన వారికి అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన కళాశాల యాజమాన్యాన్ని అభినందించి, కోశాధికారి లావు ఆదిశేషయ్యకు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో మోహనరావు, ఆర్డీవో శ్రీకర్, తహసీల్దార్ షేక్ మాబూసుభానీ, ఎంపీడీవో రాజగోపాల్, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు పాకా సత్యనారాయణ, మాగంటి సుధాకర్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి రైతులను రోడ్డు మీద నిలబెట్టిన వారిని తరిమేస్తాం

● 1500వ రోజు ఉద్యమ సభలో జేఏసీ నేతలు



మందడం శిబిరంలో పాల్గొన్న రైతులు

తుళ్లూరు, జనవరి 25: రాజధానికి 33వేల ఎకరాలిచ్చిన రైతులను నడిరోడ్డు మీద నిలబెట్టిన వారని శాశ్వతంగా రాష్ట్రం నుంచి తరిమేస్తామని అమరావతి రైతులు మహిళలు, రైతు కూలీలు అన్నారు. గురువారం ఉద్యమం 1500వ రోజుకు చేరుకోవటంతో వెలగపూడిలో అమరావతి రైతుల శంఖారావం అని, మందడంలో రైతుల ఆక్రందన అని సభలు పెట్టి రైతు జేఏసీ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించింది. ఈ సందర్భంగా పలు పార్టీల నేతలు, రైతు సంఘాల నాయకులు, న్యాయవాదులు రాజధాని అమరావతి రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతు నాయకులు, మహిళా రైతులు అమరావతే రాష్ట్ర ఏకైక రాజధానిగా ఉంటుందని స్పష్టం చేసి తమ అభిప్రాయాలను తెలిపారు.

అమరావతి - రైతు జేఏసీ నేత పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ ఉద్యమం ఉధృతం చేస్తాం అమరావతి ద్రోహులను తరిమికొడతాం.. రాజధాని అమరావతే రాష్ట్ర రాజధానిగా సమ్మతిస్తున్నామని అధికారంలోకి వచ్చి, మూడు రాజధానులంటూ నమ్మక ద్రోహం చేసిన వైసీపీ పాలకులను ప్రజలు వదిలి పెట్టరని అన్నారు. అమరావతి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి వైసీపీని రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించటానికి కార్యచరణ చేస్తున్నామని ఆయన తెలిపారు.

అమరావతి జేఏసీ మహిళా నేత మన్నవ శారద మాట్లాడుతూ అమరావతి రైతులకు చెందినదే కాదు. రాష్ట్ర ప్రజలది కూడా.. వారు వైసీపీని ఇంటికి పంపటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే తమ భవిషత్తు బాగుటుందని నిర్ణయించుకున్నారని చెప్పారు.

దళిత జేఏసీ నేత పులి చిన్నా మాట్లాడుతూ ఉద్దండ్రాయునిపాలెం ఉసురు తగలక మానదని అన్నారు. జీవనాధారమైన భూములిస్తే .. రైతులను ఏడిపించారని ఆవేదన వ్యక్తం చేశారు. అరాచక పాలనకు చరమగీతం తప్పదు అన్ని పార్టీలు అమరావతి రైతులకు అండగా నిలబడ్డారు. వైసీపీని ఇంటికి పంపటానికి కూడా మద్దతు ఇవ్వాలని ఆయన అన్నారు.



వెలగపూడి శిబిరంలో ప్లకార్డులతో పాల్గొన్న మహిళలు



రాజధాని కోసం ప్రాణాలు విడిచిన వారికి నివాళి అర్పిస్తున్న రైతులు, మహిళలు

డ్రైవింగ్ సమయంలో జాగ్రత్తలు తప్పనిసరి



ప్రతిజ్ఞ చేస్తున్న రవాణా శాఖ అధికారులు, సిబ్బంది

మంగళగిరి, జనవరి 25: వాహనాలను నడిపే సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలతోపాటు తగిన జాగ్రత్తలు పాటించాలని రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ షేక్ కరీం సూచించారు. 35వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా గురువారం మంగళగిరి రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కరీం మాట్లాడుతూ యువత స్నేక్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ చేస్తూ ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని, వారికి ఏమైనా జరిగితే కుటుంబ బాధపడుతుందన్న విషయం గుర్తించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్‌ఫోను మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని కోరారు. రవాణా శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు, వాహన డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆక్టోపస్ ఎస్పీ రవిచంద్ర, ట్రైనీ ఆర్టీవోలు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలి

● కలెక్టర్‌కు రైతు సంఘాల నాయకుల వినతి



కలెక్టరేట్ వద్ద రైతులు, రైతు సంఘాల నాయకులు

గుంటూరు(తూర్పు), జనవరి 25: దుగ్గిరాలలో శీతల గిడ్డంగిలో జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని, అలాగే పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పసుపు రైతు సంఘ రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి రైతులతో కలసి ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం జొన్న శివశంకర్ మాట్లాడుతూ యాజమాన్య నిర్లక్ష్యంతోనే అగ్ని ప్రమాదం సంభవించిందని, తక్షణమే కోల్డ్ స్టోరేజ్ అద్దెను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వచేసుకున్న రైతుల జాబితాను ప్రకటించాలని పేర్కొన్నారు. నష్టపోయిన పసుపు రైతులకు క్వింటాల్‌కు రూ.11వేలు పరిహారం ఇవ్వాలని, కోల్డ్ స్టోరేజ్‌లో ఉన్న నిల్వలపై తీసుకున్న రుణాన్ని రద్దు చేయాలన్నారు. పసుపుతోపాటు నష్టపోయిన ఇతర పంటల రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈనెల 28న దుగ్గిరాల టర్మరిక్ అసోసియేషన్ కార్యాలయంలో నష్టపోయిన రైతులతో సమావేశం నిర్వహించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బాపట్ల రైతుసంఘ జిల్లా అధ్యక్షుడు వి.వెంకట్రామయ్య, నాయకులు చంద్రశేఖ రరావు, సురేంద్రకుమార్, కేవీ సురేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా పుష్యమాస పౌర్ణమి వేడుకలు



పండ్లు, పొంగళ్లతో ప్రదర్శనగా వస్తున్న తెలుగు మహిళలు

మంగళగిరి సిటీ, జనవరి 25: పుష్యమాస పౌర్ణమి వేడుకలను మంగళగిరి పట్టణంలోని ఆంజనేయ కాలనీలో గురువారం తెలుగు మహిళలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంకాలం వరకు ఉపవాసం ఆచరించారు. సాయంత్రం ధూప, దీప, నైవేద్యాలతో ప్రదర్శనగా బైపాస్ రోడ్డులోని కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు కేసనం అరుణకుమారి, అనమర్లపూడి నాగమల్లేశ్వరీ, మైలా దమయంతి, వంగర అంజలి, తిరువీధుల సుజాత, చింతక్రింది లక్ష్మీ, కారంపూడి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేటి ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలి

తాడేపల్లి, జనవరి 25: కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26న తాడేపల్లి మండలం ప్రాతూరు క్రాస్ రోడ్డు నుంచి ట్రాక్టర్, బైక్ ర్యాలీ ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్నా శివశంకర్, మోదుగుల శ్రీనివాసరెడ్డి గురువారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. రైతులు కార్మికులు, కౌలు రైతులు ఈ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నారా లోకేశ్‌పై విషప్రచారం దుర్మార్గం

● పాతర్ల రమేష్

తాడేపల్లి, జనవరి 25: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌పై వైసీపీ సోషల్‌మీడియాలో విషప్రచారం చేయడాన్ని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఖండించారు. గురువారం తాడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ లోకేశ్‌పై వైసీపీ విషప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని, ఓటమి భయంతోనే వైసీపీ వారు ఇటువంటి దిగజారుడు పనులకు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించారు. అమరావతి రైతుల ఉద్యమం 1500 రోజులకు చేరి చరిత్ర సృష్టించిందని, రైతులు మహిళలు ఎన్నో త్యాగాలు చేశారని, వీరి త్యాగాలను ప్రజలు మర్చిపోరని, రైతుల ఉద్యమానికి టీడీపీ సంపూర్ణ మద్దతు ఉంటుందని రమేష్ వ్యాఖ్యానించారు. సైకో పాలన అంతం చేసేందుకు ప్రజలు సిద్ధమని, రమేష్ వ్యాఖ్యానించారు.

523వ రోజుకు అన్న క్యాంటిన్ సేవలు

తాడేపల్లి టౌన్, జనవరి 25: తాడికొండ పట్టణంలోని నులకపేటలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్ వద్ద 523వ రోజు గురువారం భోజనం అందజేశారు. నారా లోకేశ్ జన్మదిన వారోత్సవాలు సందర్భంగా కంది చంద్రశేఖరరావు (డెంకాడ మండలం, నెల్లిమర్ల నియోజకవర్గం) సహకారంతో అన్న క్యాంటిన్ వద్ద పేదలకు భోజనం అందజేశారు.

బాధ్యతాయుతంగా ఓటును ఉపయోగించాలి

● నియోజకవర్గ ఎన్నికల అధికారి ఏ రవీంద్ర



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న రెవెన్యూ, కళాశాల సిబ్బంది

తాడికొండ, జనవరి 25: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఓటును ఉపయోగించాలని తాడికొండ నియోజకవర్గ ఎన్నికల అధికారి ఏ రవీంద్ర అన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా స్థానిక బీఎస్ఎస్‌బీ కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు నమోదు ఫారంను గురించి వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ కాకుమాను ప్రసాద్, ఎన్నికల డీటీ మోహిని, సీనియర్ అసిస్టెంట్ నల్లా, వీఆర్వోలు మాల్యాద్రి, రాంబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మేరిసువర్ణలత, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, రాఘవయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



దుగ్గిరాలలోని డాక్టర్ కొత్త రఘురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిజ్ఞ చేయించారు. యువతీ, యువకులందరూ ఓటుపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఏకైక ఆయుధం ఓటేనని గుర్తించాలని కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి బీ రాంబాబు వివరించారు. ప్రిన్సిపాల్ కొత్త గిరిధరరావు, వైస్ ప్రిన్సిపాల్ వై పూర్ణచంద్రరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. (దుగ్గిరాల)

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం : తహసీల్దార్



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

పెదనందిపాడు, జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధమని తద్వారా మంచి నాయకుడిని ఎన్నుకోవచ్చని తహసీల్దార్ షేక్ మాబూసుభానీ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పెన్షనర్ల ధర్నా



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న పెన్షనర్లు

ప్రత్తిపాడు, జనవరి 25: తమ సమస్యల పరిష్కారం కోసం పెన్షనర్లు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు దశలవారీగా తాము చేస్తున్న పోరాటంలో బాగంగా గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



ఆసరా చెక్కును విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, మునిసిపల్ చైర్‌పర్సన్ రాధిక తదితరులు

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే

తెనాలి రూరల్, జనవరి 24: మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం పాటుబడుతుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. గురువారం పట్టణంలోని ఐతానగర్‌లోని పొట్టి శ్రీరాములు పార్క్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆసరా చెక్కు విడుదల కార్యక్రమానికి ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెనాలి పట్టణ పరిధిలోని అర్హులైన 357 స్వయం సహాయక సంఘ సభ్యులకు రెండుకోట్ల డైబ్బైఒక్కలక్ష విలువ జేసే చెక్కును ఎమ్మెల్యే శివకుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా వారికే అందించడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా మహిళలకు ఇంత పెద్ద ఎత్తున సంక్షేమాన్ని చేరువచేసిందే లేదన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, పలువురు కౌన్సిలర్లు, పలు శాఖల అధికారులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ డ్రెయిన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

తెనాలి రూరల్, జనవరి 25: పట్టణంలోని పాలాద్రి కాలువ నుంచి బుర్రిపాలెం రోడ్డులోని పెమ్మసాని పెట్రోల్ బంక్ వరకూ సుమారు రూ.83.70లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ డ్రెయిన్‌ను ఎమ్మెల్యే శివకుమార్ మునిసిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, ఇతర నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన సేవలందించేలా తమ ప్రభుత్వ పాలన జరుగుతుందన్నారు. పలు శాఖల అధికారులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ తప్ప మరో పార్టీ ఊసే లేదు: అన్నాబత్తుని శ్రావణ్‌కుమార్

తెనాలి రూరల్, జనవరి 25: చిన్ననాటినుండి టీడీపీ తప్ప మరోపార్టీ ఊసే తెలియదని టీడీపీ సీనియర్ నాయకుడు అన్నాబత్తుని శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన తన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓ ధర్మసత్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి తన తమ్ముడైన ఎమ్మెల్యే శివకుమార్‌ను ముఖ్య అతిథిగా పిలిచినట్లే తనను కూడా పిలిచారన్నారు. నిర్వాహకుల కోరిక మేరకు తమ్ముడు శివకుమార్‌తో పాటు తానుకూడా కలిసి రిబ్బన్ కట్ చేశానని వివరణ ఇచ్చారు. దీంట్లో పార్టీల వైరం ఏముందని ప్రశ్నించారు. తనపై పోస్టులు పెట్టి తనను పార్టీ నుంచి బయటకు పంపేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటీడీపీ సోషల్ మీడియాలో తాను, తన తమ్ముడు ఎమ్మెల్యే శివకుమార్ కలిసి రిబ్బన్ కట్‌చేస్తున్న ఫొటో పోస్ట్‌చేసి ఇష్టానుసారంగా రాస్తున్నారని ఇది సరైన విధానం కాదన్నారు. టీడీపీలో పుట్టి పెరిగి అదే పార్టీలో ఇప్పటికీ సేవ చేస్తూ ముందుకు వెళుతున్న తనపై గిట్టని కొందరు ఇలాంటి అసత్య పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి వాటిని పార్టీ నాయకత్వం ఖండించకపోవడం దారుణమన్నారు. ఎమ్మెల్యే శివకుమార్‌ను కొందరు టీడీపీలోని నాయకులు దొడ్డిదారిన వెళ్లి కలిసి మాట్లాడటం వారికి అవసరమైన పనులు చేయించుకోవడం లేదా అని ప్రశ్నించారు. తల్లిలాంటి టీడీపీలో ఉంటూ వైసీపీ ఎమ్మెల్యే శివకుమార్‌ను కలిసి పార్టీకే వెన్నుపోటు పొడిచే నీచ సంస్కృతికి తెరలేపిన వ్యక్తులకు వదిలిపెట్టి తనపై నిందలు వేయడం తగదన్నారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

అమ్మ ఆశ్రమానికి వృద్ధుడి తరలింపు

● మానవత్వం చాటుకున్న హెల్పింగ్ సోల్జర్స్



వృద్ధుడిని అమ్మ వృద్ధుల ఆశ్రమానికి తరలిస్తున్న పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

పెదకాకాని, జనవరి 25: ఆ వృద్ధుడు కొద్దిరోజులుగా అనాథగా రోడ్డు వెంట ఉంటున్నాడు. నంబూరు గ్రామంలోని వీవీఐటీ కాలేజీ రోడ్‌లో దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్న 60సంవత్సరాల వృద్ధుడుని గమనించిన గ్రామంలోని స్థానికులు హెల్పింగ్ సోల్జర్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు గురువారం తెలిపారు. ఆ వృద్ధుడు పరిస్థితి చూసిన హెల్పింగ్ సోల్జర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆ వృద్ధుడికి శాశ్వత ఆశ్రయం కల్పించేందుకు, పెదకాకాని పోలీస్‌లకు సమాచారం తెలిపారు. పోలీస్‌ల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలోని అమ్మ వృద్ధుల వికలాంగుల ఆశ్రమంలో ఆ వృద్ధుడికి చేర్పించారు. కార్యక్రమంలో హెల్పింగ్ సోల్జర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు షేక్ జబిఉల్లా, టీం సభ్యులు షేక్ ఫజల్, షేక్ అహమ్మద్ పాల్గొన్నారు.

రామదాసు సంకీర్తన గానం

తెనాలి అర్బన్, జనవరి 25: భక్త రామదాసు సంకీర్తన గానాన్ని గురువారం తులసీరామ్‌చౌక్‌లో నిర్వహించారు. సీతారామ మందిరంలో సంగీత విద్వాంసురాలు లక్ష్మీసునీత ఆధ్వర్యంలో రామదాసు కీర్తనలు ఆలపించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతినెలా శ్రీరాముని జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రం వచ్చిన రోజున సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో పలువురు గాయకులు పాల్గొన్నారు. పట్టణంలో ప్రచార పరిషత్ తరుపున సంకీర్తన గానం నిర్వహిస్తామని ఆసక్తి ఉన్న వారు సంప్రదించాలని కోరారు.

బకాయిల చెల్లింపు కోరుతూ పెన్షనర్ల ధర్నా



పొన్నూరులో నిరసన తెలుపుతున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

తెనాలి అర్బన్, జనవరి 25: రాష్ట్ర ప్రభుత్వం తమ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ పెన్షనర్లు గురువారం ధర్నా చేశారు. చినరావూరు పార్కు వద్ద ధర్నా చౌక్‌లో ప్రభుత్వ వైఖరికి నిరసన తెలిపారు. డీఏ బకాయిలు, పీఆర్‌సీ బకాయిలు వెంటనే చెల్లించాలని అదనపు క్వాంటమ్‌ను పునరుద్ధరించాలని, హెల్త్‌కార్డులతో వైద్యం అందించాలని, మెడికల్ బిల్లులు రూ.5లక్షలకు పెంచాలని తదితర డిమాండ్లతో ధర్నాలో పాల్గొన్నారు. సీఐటీయూ నాయకులు సాంబశిరెడ్డి, బాబుప్రసాద్, శ్రీనివాసరావు, కృష్ణమోహన్, నారాయణరావు, సోమయ్యశాస్త్రి, వెంకటరత్నం, గౌరీశంకర్, ఎం.రామకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరులో...



తెనాలిలో ధర్నా చేస్తున్న పెన్షనర్లు

పొన్నూరు టౌన్, జనవరి 25: పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్ని రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ ప్రసాదరావు డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం పెన్షనర్ల నాయకులు నిరసన దీక్షలు చెప్పట్టారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని 11వ పీఆర్‌సీ ఎరియర్స్ చెల్లించాలని, హెల్త్‌కార్డుల ద్వారా అన్ని గుర్తింపు పొందిన హాస్పటల్స్‌లో వైద్యం అందచేయాలని మెడికల్ రీయింబర్స్‌మెంట్ పరిధిని రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ నిరసనలో పొన్నూరు యూనియటల్ అధ్యక్షుడు శ్రీహరిరావు, ఎం.సాంబిరెడ్డి, పి.సాంబిరెడ్డి, జి.వెంకటేశ్వర్లు, నందిపాటి శివప్రసాద్, సూరరామారావు, పి.నాగరాజ కుమారి, ఎల్‌వీ చౌదరి, కె నాగేశ్వరరావు, ప్రసాదరావు, కోటిరెడ్డి, మహమూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

● ఎన్నికల అధికారి హరిహరనాథ్



ఓటర్ల దినోత్సవంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి హరిహరనాథ్

పొన్నూరు టౌన్, జనవరి 25: ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి వై హరిహరనాథ్ అన్నారు. పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఓటు హక్కు వినియోగంపై ప్రచార ర్యాలీని జరిపారు. అనంతరం జరిగిన సభలో ఎన్నికల అధికారి హరిహరనాథ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు చెప్పారు. ప్రతి పోలింగ్ బూత్‌లో బీఎల్వోల వద్ద ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచామన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును పరిశీలించి ఓటు లేకుంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సీనియర్ సిటిజన్లను ఈ సందర్భంగా సత్కరించారు. ఓటు హక్కు వినియోగంపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. సమావేశంలో పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని, మండలాల తహసీల్దార్లు, శ్రీకాంత్ ఖేదార్నాద్, గోపాలకృష్ణ, రత్నం, బీఎల్వోలు, విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

వీవీఐటీలో 'జాతీయ ఓటర్ల దినోత్సవం'



వీవీఐటీ ఉద్యోగిని సత్కరిస్తున్న తహసీల్దార్ రత్నం తదితరులు

పెదకాకాని, జనవరి 25: వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదకాకాని మండల తహసీల్దార్ పెల్లూరి రత్నం హాజరయ్యారు. గత 40 సంవత్సరాలుగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ ఓటర్లును సన్మానించారు. నూతనంగా ఓటు హక్కు పొందిన విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులతో ఓటు హక్కును సక్రమ మార్గంలో సరైన విధంగా వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ రత్నం మాట్లాడుతూ 18సంవత్సరాలు పూర్తయిన విద్యార్థులు తప్పకుండా ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు విలువను అందరికీ తెలియపరచి ఓటు నమోదు చేసుకునేలా ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ అధికారి డాక్టర్ ఐ.ఎల్.జె. భక్తాసింగ్, అధ్యాపకులుపాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదప్రజలకు అందేలా చూడాలి

● ఎంపీపీ భీమవరపు పద్మావతి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భీమవరపు పద్మావతి

కొల్లిపర, జనవరి 25: ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదప్రజలకు అందేలా తమ వంతు కృషి చేయాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ప్రభుత్వ అధికారులతో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో విజయలక్ష్మి, పరిపాలనాధికారి చంద్రమోహన్, మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు, అద్దంకి బోసుబాబు, తహసీల్దార్ నాంచారయ్య, ఈవోపీఆర్‌డీ పూర్ణశంకరరావు, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఏవో వెంకట్రావు, మండల వైద్యాధికారి లక్ష్మీసుధ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.


29 నుంచి శ్రీవెంకటేశ్వర సప్తాహ వైభవోత్సవం



ఆహ్వాన పత్రాలు విడుదల చేస్తున్న ప్రజ్ఞానంద సరస్వతిస్వామి, వెంకటకృష్ణమూర్తి, కొత్త సుబ్రహ్మణ్యం తదితరులు

తెనాలి రూరల్, జనవరి 25: తిరుమలలో శ్రీవారికి నిత్యం నిర్వహించే ఆర్జిత సేవల మాదిరిగానే ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 4వరకూ శ్రీ గోవింద నామ జప యజ్ఞపూర్ణాహుతి శ్రీ వెంకటేశ్వర సప్తాహ వైభవోత్సవాలు జరుగుతాయనిశ్రీ విద్యాపీఠం శ్రీసాలిగ్రామ మఠం మఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి బాలస్వామీజీ వెల్లడించారు. గురువారం సాయంత్రం తెనాలిలోని తాలూకా హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన ప్రచార బ్రోచర్లను శ్రీవిద్యాపీఠం శ్రీసాలిగ్రామ మఠం ట్రస్ట్ చైర్మన్ నంబూరు వెంకటకృష్ణమూర్తి, కుమార్ మోటర్ పంప్స్ అధినేత పారిశ్రామికవేత్త కొత్త సుబ్రహ్మణ్యంలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలస్వామీజీ మాట్లాడుతూ తెనాలి పట్టణంలోని తాలూకా హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించే శ్రీ గోవింద నామ జప యజ్ఞ పూర్ణాహుతి శ్రీవెంకటేశ్వర సప్తాహ వైభవోత్సవంను జయప్రదం చేయాలని కోరారు. తిరుమలలో శ్రీవారికి సుప్రభాత సేవ నుంచి ఏకాంత సేవ వరకూ ఏ విధమైన ఆర్జిత సేవలు నిర్వహిస్తారో అదేవిధంగా తెనాలిలో ఏడు రోజులపాటు వెంకటేశ్వర సప్తాహవైభోత్సవములు నిర్వహించడం జరుగుతుందన్నారు. 9 అడుగుల శ్రీవారి మూల విరాట్‌కు ప్రతిరోజు ఆర్జిత సేవలను తిరుమలలో నిర్వహించే తీరుగా విశేషంగా జరుపుతామన్నారు. అదేవిధంగా ఏడుకోట్ల గోవింద నామ జప పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల 30 నిమిషాలకు సుప్రభాత సేవ తోమాల సేవ, కొలువు అర్చన, బాల భోగం, నవనీత హారతి, దివ్య ప్రబంధం వంటి సేవా కార్యక్రమాలతో పాటుగా ప్రతి రోజు రాత్రి 9గంటలకు ఏకాంత సేవ కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కోన నాగేశ్వరరావు, గోపురామకృష్ణ, ముద్దాబత్తుని రమణయ్య, గొడవర్తి సాయిహరేరామ్, రావూరి సుబ్బారావు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ ఏడీఈ రాజశేఖర్‌కు ఉత్తమ అవార్డు



ఏడీఈ రాజశేఖర్‌ను అభినందిస్తున్న విద్యుత్ శాఖాధికారులు

కొల్లిపర, జనవరి 25: మండల కేంద్రం కొల్లిపర సబ్‌డివిజన్ పరిధిలో విద్యుత్ ఏడీఈగా పనిచేస్తున్న కె.రాజశేఖర్‌కు ఉత్తమ అవార్డు రావటంతో గురువారం విద్యుత్ శాఖాధికారులు అభినందించారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ ప్రదీప్‌కుమార్, సబ్ ఇంజనీర్ సత్యన్నారాయణ, విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్లు జె.రామారావు, ఎం.శ్రీనివాసరావు, లైన్‌మెన్‌లు జె.వీరరాఘవయ్య, ప్రసాద్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

28న కాంగ్రెస్ జాతీయ అధికారి ప్రతినిధి అభిజిత్ రాక

తెనాలి అర్బన్, జనవరి 25: ఈ నెల 28న అఖిల భారత కాంగ్రెస్ జాతీయ అధికారి ప్రతినిధి అన్సుల్ అభిజిత్ తెనాలి రానున్నట్లు సీసీ దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. సుల్తానాబాద్‌లోని కళ్యాణ మండపంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ, మాజీ ఉప ప్రధాని దివంగత బాబుజగ్జీవన్‌రామ్ మనుమడు అయిన ఆయన బాబుజీ చిత్ర షూటింగ్‌కు హాజరవుతున్నారని చెప్పారు. సామాజిక న్యాయ కమిటీ మాజీ సభ్యురాలు ఎ.జాస్మిన్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ జీవితచరిత్ర ఒక నిఘంటువు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన పర్యటన జయప్రదం చేయాలని కోరారు.


షర్మిల పర్యటనకు జయప్రదం చేయండి: చందు

తెనాలి అర్బన్, జనవరి 25: పీసీసీ అధ్యక్షురాలు షర్మిల గుంటూరు పర్యటనకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావాలని కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు కోరారు. శుక్రవారం గుంటూరులో మెట్టు అంజిరెడ్డి కళ్యాణ మండపంలో సభ జరుగుతుందని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పొన్నూరు శశి, బుల్లియ్య, స్టీవెన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బైబిల్ మిషన్ మహోత్సవాలు

పెదకాకాని, జనవరి 25: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట పెదకాకాని స్వస్తితశాల (తోట) ఆధ్వర్యంలో బైబిల్ మిషన్ 86వ మహోత్సవాలు నిర్వహణకు సర్వం సిద్ధ చేసినట్లు బైబిల్ మిషన్ ప్రెసిడెంట్ జె.శామ్యూల్ కిరణ్ తెలిపారు. నేటి నుంచి నాలుగు రోజులు పాటు (26, 27, 28, 29) తేదీలలో మహోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ములుకుదురు బీఎల్వోకు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు



ఉత్తమ బీఎల్వోగా అవార్డు అందుకుంటున్న రజిని

పొన్నూరు టౌన్, జనవరి 25: పొన్నూరు మండలం, ములుకుదురు గ్రామ బూత్ లెవల్ అధికారి ఎస్.రజిని రాష్ట్ర స్థాయి ఉత్తమ బూత్ లెవల్ అధికారిగా అవార్డును అందుకున్నారు. ములుకుదురు సచివాలయంలో మహిళా పోలీస్‌గా పనిచేస్తున్న రజిని ఉత్తమ సేవలు అందించినందుకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ బీఎల్వోగా ఎంపికయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీబ్ చేతుల మీదుగా విజయవాడలో ఉత్తమ బీఎల్వోగా రజిని అవార్డును అందుకున్నారు. ఉత్తమ బీఎల్వోగా ఎంపికైన రజిని తహసీల్దార్ శ్రీకాంత్ ఖేదార్నాథ్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

భవన నిర్మాణ కార్మికుడికి సాయం

పొన్నూరు టౌన్, జనవరి 25: మండలంలోని చింతలపూడి గ్రామానికి చెందిన భవన నిర్మాణ రంగ కార్మికుడు ఎం.మహీంద్ర ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైయ్యాడు. గురువారం నిర్మాణ రంగ కార్మికులు మహీంద్రకు యూనియన్ నుంచి రూ.8వేల సహాయాన్ని అందచేసి పరామర్శించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు, కంచర్ల సుధీర్, కె.బ్రహ్మం, గురుప్రసాద్, అచ్చయ్య సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కొలకలూరులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ



విచారణకు కొలకలూరు వచ్చిన డీఎస్పీ, ఎస్ఐ

తెనాలి రూరల్, జనవరి 25: కులం పేరుతో దూషించాడని మండలంలోని కొలకలూరు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఉన్నం ధర్మారావు మాదిగ పీహెచ్‌సీ సెంటర్ ల్యాబ్ టెక్నీషియన్ మురళీకృష్ణపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెనాలి డీఎస్పీ జనార్ధన్‌రావు, ఎస్ఐ వెంకటేశ్వర్లు గ్రామంలో పర్యటించి వాస్తవ పరిస్థితులపై విచారణ చేశారు. ఈ నెల 17న కొలకలూరు పీహెచ్‌సీ సెంటర్‌కు ధర్మారావు అనారోగ్య సమస్యలతో వెళ్లాడు. ఆయనకు బ్లడ్ టెస్ట్ చేసే క్రమంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న మురళీకృష్ణ కులం పేరుతో దూషిస్తూ ఇష్టానుసారంగా ప్రవర్తించాడని ధర్మారావు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై గురువారం డీఎస్పీ ఆధ్వర్యంలో విచారించారు.

పవర్ లిఫ్టింగ్‌లో తేజస్వినికి ప్రథమ స్థానం



పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి తేజస్వినిని అభినందిస్తున్న వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ సుకుమార్ బాబు

పొన్నూరు టౌన్, జనవరి 25: పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ నిర్వహించిన పవర్ వెయిట్ లిఫ్టింగ్ సౌత్ ఇండియా నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో వివేకా జూనియర్ కళాశాల విద్యార్థినైల తేజస్విని ప్రథమ స్థానంలో నిలిచింది. తెనాలి ఏఎస్ఎం స్టేడియంలో జరిగిన పోటీలలో తేజస్విని సీనియర్ 76కేజీల విభాగంలో పోటీపడి 320 కేజీల బరువు ఎత్తి ప్రథమ స్థానంలో నిల్చింది. ఈ సందర్భంగా గురువారం వివేకా ఐఐటీ అకాడమీలో తేజస్విని అభినందించారు. వివేకా విద్యాసంస్థల డైరెక్టర్ ఉప్పల సుకుమార్‌బాబు మాట్లాడుతూ తేజస్విని వెయిట్ లిఫ్టింగ్ పోటీలలోనే కాకుండా బాక్సింగ్ పోటీలలో కూడా రాణిస్తున్నట్లు చెప్పారు. తేజస్వినికి ప్రసంసా పత్రాలు అందచేసి నగదు ప్రోత్సహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల డీఎం బోసు, క్యాంపస్ ఇన్‌చార్జి దిల్షాద్ తదితరులు పాల్గొన్నారు.

పెదకాకాని సీఐగా వీరాస్వామి బాధ్యతల స్వీకారం

పెదకాకాని, జనవరి 25: పెదకాకాని పోలీస్ స్టేషన్ సీఐగా కొమ్మనబోయిన వీరాస్వామి గురువారం బాధ్యతలు చేపట్టారు. గత కొద్దిరోజుల క్రితం గుంటూరు రేంజ్ పరిధిలో జరిగిన సీఐల బదిలీల్లో భాగంగా ఆయనను పెదకాకానికి బదిలీ చేశారు. గతంలో గుంటూరు నల్లపాడు, పెదకూరపాడులో ఆయన పనిచేశారు.

నారాకోడూరులో ముత్తూట్ ఫైనాన్స్ శాఖ ప్రారంభం

చేబ్రోలు, జనవరి 25: మండల పరిధిలోని నారాకోడూరులో గురువారం ముతూట్ మన్నీ గోల్డ్ లోన్ బ్రాంచ్‌ను వెలగా రామారావు ప్రారంభించారు. కార్యక్రమంలో ముతూట్ ఫైనాన్స్ అధికారులు మీరా సాహెబ్, సీహెచ్ హనుమంతరెడ్డి, భూపతి కిరణ్ కుమార్, జి.చందన్ కుమార్ తదితరులు హాజరయ్యారు.